విలేకరులు కావలెను
కర్నూలు నుండి వెలువడుతున్న 'విజయ సారథి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను..
తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలు మరియు అన్ని మండల కేంద్రాలలో స్థానిక సమస్యలపై పోరాడేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు వెంటనే సంప్రదించండి.. సెల్ నెం: 9700370499
సీనియర్ జర్నలిస్ట్. ఎడిటర్ : పి.వెంకటేశ్వర్లు

విజయ సారథి
RNI / APTEL/2015/64956
తెలుగు దినపత్రిక

A.P VISION TV
టీవీ రిపోర్టర్లు కావలెను
రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టిస్తున్న విజన్ టీవీలో రిపోర్టర్లు & వీడియో గ్రాఫర్లు, కెమెరామెన్లు కావలెను.
ఆసక్తి ఉన్న వారు వెంటనే సం॥ సెల్ నెం: 9700370499
యండి. పి.వెంకటేశ్వర్లు

చీఫ్‌ఎడిటర్ : పేరపోగు వెంకటేశ్వర్లు | బుధవారం 05-02-2025 | సంపుటి : 11 సంచిక : 30 | పేజీలు : 8 | వెల : రూ 3-00

కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, విజయవాడ, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి,శ్రీకాకుళం, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్.

# ప్రభుత్వ పథకాల పక్కా అమలుకు నిరంతర అభిప్రాయ సేకరణ

**లబ్ధిదారుల నుంచి సేకరించిన సర్వే ఫలితాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష**

**పథకాల అమలులో ఏ స్థాయిలో కూడా సిబ్బంది, ఉద్యోగుల అలసత్వం కనిపించకూడదన్న సిఎం చంద్రబాబు**


అమరావతి:-రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల విషయంలో ఎక్కడా అలసత్వం, అవినీతి, నిర్లక్ష్యం కనిపించకూడదని సిఎం చంద్రబాబు నాయుడు అధికారులకు స్పష్టం చేశారు. ప్రభుత్వ కార్యక్రమాల అమలు సక్రమంగా జరగాలని....ప్రజల నుంచి వస్తున్న ఫీడ్ బ్యాక్ ఆధారంగా అవసరమైన మార్పులు చేసుకుని పనిచేయాలని అధికారులకు చంద్రబాబు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల నిర్వహణపై వివిధ రూపాల్లో సేకరించిన సమాచారంపై సిఎం చంద్రబాబు సచివాలయంలో సమీక్ష చేశారు. పింఛన్ల పంపిణీ, అన్న క్యాంటీన్, ఎరువులు పంపిణీ, ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలు, ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం వంటి అంశాలపై ప్రజల నుంచి ఐవిఆర్ఎస్, క్యూఆర్ కోడ్ స్కానింగ్ తో పాటు పలు మార్గాల్లో నిర్వహించిన సర్వే నివేదికలపై సిఎం సమీక్షించారు. కొన్ని ప్రభుత్వ పథకాల అమలులో అక్కడక్కడా ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులు, ఫీడ్ బ్యాక్ పై సమగ్రంగా విచారించి పనితీరు



మెరుగుపరుచుకోవాలని సూచించారు. ఒక వ్యక్తి పింఛను ఇంటి వద్ద అందడం లేదని ఫిర్యాదు చేసినా, దీపం పథకంలో ఉచిత గ్యాస్ సిలిండర్ డెలివరీలో సమస్యలు వచ్చినా, అవినీతి ఉన్నా, ఆసుపత్రిలో సేవలపై అసంతృప్తి వ్యక్తం చేసినా వాటిపై చర్చించి చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా కార్యక్రమాలపై ప్రజల స్పందన లో అసంతృప్తి వ్యక్తం చేసిన సదరు లబ్దిదారుల వద్దకు వెళ్లి కారణాలు విశ్లేషించాలని సూచించారు. వ్యక్తుల వల్ల గాని, వ్యవస్థలో లోపాల వల్లగాని సమస్య ఉన్నట్లు తేలితే....ప్రతి కాల్ పై విశ్లేషించి చర్యలు తీసుకోవాలని సూచించారు. పొరపాట్లు జరిగితే సరిదిద్దాలని..అయితే ఉద్యోగుల నిర్లక్ష్యం, అవినీతి ఉంటే మాత్రం సహించవద్దని సీఎం స్పష్టం చేశారు. గ్యాస్ పంపిణీ విషయంలో ఎక్కడైనా అవినీతి జరిగితే...గ్యాస్ ఏజెన్సీలను బాధ్యులను చేయాలని సిఎం సూచించారు.

# వికసిత్ భారత్ లక్ష్యం సాధిస్తాం

న్యూఢిల్లీ: రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానానికి పధ్నాలుగు సార్లు సమాధానం ఇచ్చే అదృష్ట్యాన్ని దేశ ప్రజలు తనకు ఇచ్చారని, ఇందుకు తాను ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. పార్లమెంటు బడ్జె?ట్ సమావేశాల్లో రాష్ట్రపతి చేసిన ప్రసంగంపై ధన్యవాద తీర్మానానికి లోక్‌సభలో ప్రధాని సమాధానమిస్తూ, రాష్ట్రపతి ప్రసంగం 'వికసిత్ భారత్' లక్ష్యంపై దేశ దృఢసంకల్పాన్ని పునరుద్ఘాటించిందని అన్నారు. రాష్ట్రపతి ప్రసంగం తమలో ఆత్మవిశ్వాసం నింపిందని, మరోసారి తమ ప్రభుత్వాన్ని ఎన్నుకున్నందుకు ప్రజలకు కృతజ్ఞతలని చెప్పారు.''మనం 2025లో ఉన్నారు. ఒకరకంగా 21వ శాతాబ్దంలో 25 శాతం ముగిసిపోయింది. 20వ శతాబ్దంలో స్వాతంత్ర్యం తరువాత, 21వ శతాబ్దంలో 25 ఏళ్లలో ఏం జరిగిందనేది కాలమే చెబుతుంది. రాష్ట్రపతి ప్రసంగాన్ని జాగ్రత్తగా గమనిస్తే, రాబోయే 25 ఏళ్లలో, వికసిత్ భారత్ దిశగా ప్రజల్లో విశ్వాసం పాదుకొలపే దిశగా పనిచేయనున్నాం. వికసిత్ భారత్ లక్ష్యాన్ని రాష్ట్రపతి ప్రసంగం ప్రతిబింబించింది. సరికొత్త ధీమాను కల్పిస్తూ, సామాన్య ప్రజానీకానికి స్ఫూర్తిగా నిలిచింది" అని మోదీ అన్నారు.'గరీబీ హటోవా' నినాదంపై మాట్లాడుతూ. ప్రభుత్వం తప్పుడు హామీలు ఇవ్వదని, ప్రజలకు నిజమైన అభివృద్ధిని అందిస్తుందని ప్రధాని అన్నారు. ఇంతవరకూ పేదలుకు 4 లక్షల గృహాలు ఇచ్చామని, గతంలో మహిళలు బహిర్భూమి సిస్టమ్ లేక అవస్థలు పడవారని, ఎవరైతే అన్ని సౌకర్యాలు ఉన్నారో వారికి ఇలాంటి అవసరాలు అర్థం కావని పరోక్షంగా ప్రతిపక్ష కాంగ్రెస్‌కు చురకలు వేశారు. పేదల కోసం 12 కోట్లకు పైగా మరుగుదొడ్లు నిర్మించామని అన్నారు. గత ఐదు దశాబ్దాలుగా 25 లక్షల మంది ప్రజలను పేదరికం నుంచి బయటపడేశామని చెప్పారు. అంకితభావంతో పథకాలు అమలు చేసినప్పుడే ఇలాంటి మార్పు సంభవమని అన్నారు. పేదల గురించి ఉత్తుత్తి హామీలు తాము ఇవ్వమని, అభివృద్ధి చేసి చూపిస్తామని చెప్పా?ర. పేదలు, సామాన్య ప్రజలు, మధ్యతరగతి సవాళ్లను అవగాహన చేసుకుని, వాటిని అధిగమించేలా చేసేందుకు కట్టుబడి ఉంటామని చెప్పారు.ప్రధాని తన ప్రసంగంలో రాహుల్ గాంధీ, కేజ్రీవాల్‌పై పరోక్ష విమర్శలు గుప్పించారు. రాష్ట్రపతి ప్రసంగం బోరింగ్‌గా ఉందంటూ



రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను పరోక్షను ప్రస్తావిస్తూ, పేదల గుడిసెల్లో ఫోటో సెషన్లతో సరదాగా గడిపేవారికి పార్లమెంటులో పేదల గురించి మాట్లాడుతూ చేసే ప్రసంగాలు బోర్‌గానే ఉంటాయని అన్నారు. కొందరు నాయకులు విలాసవంతమైన షవర్లు కోరుకుంటారని, తమ ప్రభుత్వం మాత్రం ప్రతి ఇంటికి నీళ్లు ఇవ్వడంపై దృష్టిసారిస్తుందని కేజ్రీవాల్ విలాసవంతమైన శీష్ మహల్ (అద్దాల మేడ)పై పరోక్ష విమర్శలు గుప్పించారు. ఢిల్లీ నుంచి రూపాయి పంపితే గ్రామలకు 16 పైసలే చేరుతోందని గతంలో ఒక ప్రధాని వాపోయారని, ఢిల్లీ నుంచి గల్లీ వరకూ అప్పట్లో అదే పరిస్థితి ఉండేదని ప్రధాని అన్నారు. అయితే ఇప్పుడు ఢిల్లీ నుంచి రూపాయి పంపితే గ్రామానికి రూపాయి అందుతోందని, నగదు బదిలీతో నేరుగా ప్రజలకే సొమ్ము అందుతోందని వివరించారు.

# విశాఖ స్టీల్ ప్లాంట్‌పై లోక్ సభలో చర్చ.. కేంద్రమంత్రి ఏం చెప్పారంటే..

ఢిల్లీ: విశాఖ స్టీల్ ప్లాంట్ పై పార్లమెంట్ వేదికగా కేంద్ర ప్రభుత్వంక్లారిటీ ఇచ్చింది. స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు ఎన్డీయే ప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్ర ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ వెల్లడించారు. స్టీల్ ప్లాంట్‌ను కాపాడాలనే ఉద్దేశంతోనే రూ.11,500 కోట్ల ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించినట్లు లోక్ సభసాక్షిగా కేంద్ర మంత్రి తెలిపారు.జనవరి 31 నుంచి



పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు వాడీవేడిగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా విశాఖ స్టీల్ ప్లాంట్ అంశంపై లోక్ సభలో బీజేపీ ఎంపీ సీఎం రమేష్, జనసేన ఎంపీ బాలశౌరి ప్రశ్నలు లేవనెత్తారు. ఈ మేరకు స్టీల్ ప్లాంట్‌పై కేంద్ర మంత్రి భూపతి రాజు క్లారిటీ ఇచ్చారు. ప్లాంట్‌ను కాపాడేందుకే రూ.11,500 కోట్ల ప్రత్యేక ప్యాకేజీ ఆమోదించినట్లు ఆయన స్పష్టం చేశారు. సంస్థని రక్షించుకోవాలనే ఆలోచనతోనే కేంద్రం వేల కోట్ల ప్రకటించి ముందడుగు వేసినట్లు చెప్పుకొచ్చారు.విశాఖ స్టీల్ ప్లాంట్ తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటుందని, మొత్తం అప్పులు, బకాయిలు, రుణాలు సహా రూ.38,965 కోట్ల నష్టాల్లో సంస్థ ఉందని కేంద్రమంత్రి భూపతిరాజు వెల్లడించారు. ఉద్యోగులకు జీతాలు చెల్లింపులోనూ సంస్థకు ఇబ్బందులు ఉన్నాయని తెలిపారు. 2024 సంవత్సరానికి సంబంధించి సెప్టెంబర్, అక్టోబర్, నవంబర్ నెలల్లో ఉద్యోగులకు కొద్దిమేర మాత్రమే వేతనాలు చెల్లించినట్లు ఆయన చెప్పారు. 2024 ఏప్రిల్, డిసెంబర్ మధ్య సంస్థ రూ.12,615 కోట్ల ఆదాయాన్ని ఆర్జించిందని, అయినా రూ.3,943 కోట్ల నష్టాన్ని చవిచూసిందని కేంద్రమంత్రి వెల్లడించారు.

# ఆ ఉచ్చులో పడకండి.. సీఎం చంద్రబాబుకు కీలక సూచన

విజయవాడ, ఫిబ్రవరి 04: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కుల గణన సర్వే చేపట్టాలని కూటమి ప్రభుత్వాన్ని పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. ఐదున్నర కోట్ల రాష్ట్ర జనాభాలో వెనుకబడిన వర్గాల వారి సంఖ్య ఎంతో తేల్చాలంటూ ఈ సందర్భంగా ప్రభుత్వానికి ఆమె సూచించారు. మంగళవారం విజయవాడలో ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల విలేకర్లతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఐదున్నర కోట్ల జనాభాలో వెనుకబడిన వర్గాల వారి సంఖ్య ఎంతో తేల్చాలన్నారు. అలాగే కుల వివక్షకు గురవుతున్న బలహీన వర్గాల ప్రజలు ఎంత మంది ఉన్నారో లెక్కలు తీయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.మనమెంతో మనకంతా అన్నట్లుగా.. రాజకీయ, సామాజిక, విద్యా, ఉద్యోగాలలో వారి వాటా వారికి దక్కాల్సి ఉందని పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల అభిప్రాయపడ్డారు. జనాభా ప్రాతిపదికన న్యాయంగా రిజర్వేషన్లు అమలు కావాల్సి ఉందన్నారు. గత వైసీపీ ప్రభుత్వం ఎన్నికల ముందు కులగణన చేపట్టినా.. బీజేపీ దత్తపుత్రుడు, మాజీ ముఖ్యమంత్రి జగన్.. ఆ సర్వే వివరాలు తొక్కిపెట్టారని వైఎస్ షర్మిల వ్యంగ్యంగా అన్నారు. ఆ వివరాలు బయటకు రాకుండా జాగ్రత్త పడ్డారంటూ మాజీ సీఎం వైఎస్ జగన్‌పై మండిపడ్డారు. బీజేపీ డైరెక్షన్‌లోనే సర్వే రిపోర్టు బయటకు పొక్కకుండా కుట్ర చేశారంటూ వైఎస్ జగన్‌పై నిప్పులు చెరిగారు.ఇక ఓ వైపు దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ డిమాండ్ చేస్తుంటే.. రిజర్వేషన్ల రద్దుకు కుట్ర అంటూ బీజేపీ తప్పు దారి పట్టించే ప్రయత్నం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ ఉచ్చులో మీరు పడవద్దంటూ సీఎం చంద్రబాబుకు ఈ సందర్భంగా వైఎస్ షర్మిల సూచించారు. వెంటనే ఏపీలో సైతం కులగణన సర్వే చేపట్టాలని.. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి సూచించారు.మరోవైపు తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణన దేశానికే ఆదర్శమని ఈ సందర్భంగా వైఎస్ షర్మిల అభివర్ణించారు. ఇదో చారిత్రాత్మక ఘట్టమన్నారు. ఈ సర్వే



యావత్ భారతావనికి దిక్సూచి అని తెలిపారు. దేశ భవిష్యత్ కోసం రాహుల్ గాంధీ దూరదృష్టికి ఇదొక నిదర్శనమన్నారు. తెలంగాణ రాష్ట్ర జనాభాలో 56 శాతం బీసీలు, 17 శాతం ఎస్సీలు, 10 శాతం ఎస్టీలు ఉన్నారని.. అంటే దాదాపు 90 శాతం వెనుకబడిన, బలహీన వర్గాల ప్రజలే ఉండటం విస్మయపరిచిన అంశమని ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల తెలిపారు.

# నేడు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు..



హైదరాబాద్ : ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. మొత్తం 70 అసెంబ్లీ స్థానాలకు ఒకే విడతలో పోలింగ్ నిర్వహించనున్నారు. ఈ ఎన్నికల కోసం కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తిచేసింది. ఢిల్లీలోని 70 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని మొత్తం 1.56 కోట్ల మంది ఓటర్లు రేపు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. బుధవారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరుగుతుంది. ఫిబ్రవరి 8న పోలైన ఓట్లను లెక్కించి ఫలితాలను వెల్లడించనున్నారు. మొత్తం ఎన్నికల ప్రక్రియ ఫిబ్రవరి 10 తో ముగియనుంది. ఢిల్లీలోని 70 నియోజకవర్గాల్లో 58 జనరల్ సీట్లు కాగా.. మరో 12 ఎస్సీ రిజర్వ్‌డ్ సీట్లు. మొత్తం 1.56 కోట్ల మంది ఓటర్లలో 83.49 లక్షల మంది పురుష ఓటర్లు కాగా.. 71.74 లక్షల మంది మహిళా ఓటర్లు ఉన్నారు. వారిలో 20 నుంచి 29 ఏళ్ల వయస్సు గల యువ ఓటర్ల సంఖ్య 25.89 లక్షలుగా ఉంది. 18 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల తొలిసారి ఓటేసే వారి సంఖ్య 2.08 లక్షలు.

# శ్రీకాకుళం పట్టణానికి కొత్త శోభ: రామ్మోహన్ నాయుడు



శ్రీకాకుళం: రథసప్తమి పర్వదినం సందర్భంగా శ్రీకాకుళం అరసవెల్లి సూర్యనారాయణ స్వామి ఆలయంలో మంగళవారం తెల్లవారుజామున వేడుకలు వైభవంగా ప్రారంభమయ్యాయి. దేవాదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వినయ్ చంద్ స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు స్వామివారి నిజరూప దర్శనం చేసుకున్నారు. అనంతరం కేంద్రమంత్రి మీడియాతో మాట్లాడుతూ.. తెలుగు ప్రజలకు రథసప్తమి శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం మొదటిసారి రాష్ట్ర పండుగగా రథసప్తమి వేడుకలు నిర్వహిస్తున్నామన్నారు. సీఎం చంద్రబాబు జిల్లాపై ఉన్న అభిమానంతో ఈ నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. భక్తుల సౌకర్యార్థం పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసామన్నారు. మంగళవారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు స్వామివారి నిజరూప దర్శనం భక్తులకు కల్పిస్తున్నారని, ఆదిత్యుడి దర్శనం కోసం సోమవారం రాత్రి నుంచే ఆలయానికి భక్తులు భారీగా తరలివచ్చారని.. దీంతో ఆలయ పరిసరాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయన్నారు.మూడు రోజుల పాటు జరుగుతున్న ఉత్సవాలతో శ్రీకాకుళం పట్టణానికి కొత్త శోభ వచ్చిందని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. ఆరోగ్య ప్రదాత దర్శనం కోసం వివిధ రాష్ట్రాల నుంచి భక్తులు వస్తున్నారన్నారు. ఆలయం అభివృద్ధికి చర్యలు చేపట్టామని, కేంద్ర ప్రభుత్వంతో చర్చించి అరసవెల్లి ఆలయాన్ని ప్రసాదం స్కీమ్‌లో చేరుస్తామని చెప్పారు. సూర్య భగవానుని ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ప్రాచీన దేవాలయాలను కాపాడుకోవాలి

# కూటమిలో ఏకపక్ష నిర్ణయాలుండవు

**మంత్రి నారా లోకేశ్ వెల్లడి**



అమరావతి,కూటమి ప్రభుత్వంలో ఏకపక్ష నిర్ణయాలు ఉండవని చర్చలు, సంప్రదింపుల ద్వారానే నిర్ణయాలు తీసుకుంటామని నారా లోకేశ్ అన్నారు. సంస్కరణలు అమలు చేసే క్రమంలో ఏవైనా తప్పులు దొర్లితే సరిదిద్దుకోవడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఇవాళ ఇంజినీరింగ్ కళాశాలల మేనేజ్మెంట్ అసోసియేషన్ ప్రతినిధులు లోకేశ్తో సమావేశమయ్యారు. రాష్ట్రంలోని ఇంజినీరింగ్ కళాశాలల్లో నాణ్యత పెంచడంపై యాజమాన్యాలు దృష్టి సారించాలని మంత్రి లోకేశ్ వారికి సూచించారు.

# మండలి ఎన్నికల్లో రెబల్స్

హైదరాబాద్, ఫిబ్రవరి 4,తెలంగాణలో మూడు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. ఫిబ్రవరి 3న నోటిఫికేషన్ వెలువడనుంది. అదే రోజు నుంచి నామినేషన్లు స్వీకరిస్తారు. ఫిబ్రవరి 27న ఎన్నికలు జరుగుతాయి. మార్చి 3న ఫలితాలు వెల్లడిస్తారు. దీంతో బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ అప్రమత్తమయ్యాయి. తెలంగాణలో ఒక గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీతోపాటు రెండు టీచర్స్ నియోజకవర్గాల ఎమ్మెల్సీ స్థానాలకు ఫిబ్రవరి 27న ఎన్నికలు జరుగనున్నాయి. ఈమేరకు ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. ఫిబ్రవరి 3న నోటిఫికేషన్ విడుదల చేస్తుంది. అదే రోజు నుంచి ఫిబ్రవరి 10వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. 13వ తేదీ వరకు ఉపసంహరణకు అవకాశం ఉంది. 27న ఎన్నికలు జరుగుతాయి. మార్చి 3న ఫలితాలు ప్రకటిస్తారు. ఎన్నికల షెడ్యూల్‌కు ముందే బీజేపీ అభ్యర్థులను ప్రకటించింది. ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ జిల్లాల గ్రాడ్యుయేట్ స్థానానికి అభ్యర్థిగా అంజిరెడ్డి పోటీ చేయనున్నారు. ఇక అధికార కాంగ్రెస్ పార్టీ అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్‌రెడ్డిని అభ్యర్థిగా ఎంపిక చేసింది. ప్రతిపక్ష బీజేపీ మాత్రం అభ్యర్థి ప్రకటనపై తర్జనభర్జన పడుతోంది. కరీంనగర్ మాజీ మేయర్ రవీందర్‌సింగ్ పోటీ చేస్తారని నిన్నటి వరకు ప్రచారం జరిగింది. కానీ సడెన్‌గా కొత్తపేరు తెరపైకి వచ్చింది.ఎమ్మెల్సీ ఎన్నికల టికెట్ కోసం నరేందర్‌రెడ్డిటోపాటు, ప్రసన్న హరికృష్ణ కాంగ్రెస్‌తో సంప్రదింపులు జరిపారు. అయితే కాంగ్రెస్ అధిష్టానం ఇద్దరికీ మంచి బలం ఉండడంతో సమాలోచనలు చేసింది. చివరకు నరేందర్‌రెడ్డిని ప్రకటించింది. దీంతో ప్రసన్న హరికృష్ణ బీఆర్ఎస్‌తో టచ్‌లోకి వెళ్లారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తోపాటు మాజీ మంత్రి హరీష్ రావుతో చర్చలు జరిపారు. ప్రసన్న హరికృష్ణ ట్రాక్ రికార్డును అందించింది. దీనిని గులాబీ బాస్ పరిశీలించి గ్రీన్ సిగ్నల్ ఇచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. క్షేత్రస్థాయిలో పరిస్థితులు బీఆర్ఎస్‌కు అనుకూలంగా లేవు. ఈ తరుణంలో అభ్యర్థి బలంగా ఉండాలని గులాబీ నేతలు భావిస్తున్నారు. ఈ క్రమంలోనే కాంగ్రెస్ అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేతను రంగంలోకి దింపింది. దీంతో బీఆర్ఎస్ ప్రసన్న హరికృష్ణనే బరిలో దించే అవకాశం ఉంది.ఇక ఎప్పటి నుంచో ఎమ్మెల్సీ టికెట్‌పై ఆశలు పెట్టుకున్న కరీంనగర్ మాజీ మేయర్ ఆశలు ఆవిరవుతున్నాయి. గతంలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ టికెట్ ఆశించారు. కానీ ఆయనకు టికెట్ రాకపోవడంతో రెబల్‌గా పోటీ చేశారు. తాజాగా మరోసాని నిరాశే మిగిలేలా ఉంది. దీంతో మరోమారు రెబల్‌గా బరిలో దిగాలని భావిస్తున్నారు. కేసీఆర్ ఆశీస్సులు ఉన్నాయని, ఎమ్మెల్సీ టికెట్ వస్తుందని రవీందర్‌సింగ్ నాలుగు నెలలుగా విస్తృతంగా ప్రచారం చేసుకున్నారు. అనూహ్యంగా ఇప్పుడు ప్రసన్న హరికృష్ణ తెరపైకి వచ్చారు. దీంతో అధిష్టానం హరికృష్ణవైపే మొగ్గు చూపుతుందని తెలుస్తోంది. దీంతో రవీందర్‌సింగ్ ఆశలు ఆవిరయ్యాయి. దీనిని ఆయన జీర్ణించుకోలేకపోతున్నారు. అధిష్టానం తీరుపై ఆగ్రహంగా ఉన్నారు. రెబల్‌గా నిలిచి సత్తా చాటాలని భావిస్తున్నారు.

# రీజనల్ రింగ్ రోడ్ కోసం నిధుల కసరత్తు

హైదరాబాద్, ఫిబ్రవరి 4)తెలంగాణకే తలమానికంగా నిలవనున్న రీజనల్ రింగ్ రోడ్ నిర్మాణంపై కేంద్ర, రాష్ట్రాల మధ్య దోబూచులాట కొనసాగుతోంది. ఉత్తరభాగం పనులకు సై అన్న కేంద్రం.... దక్షిణభాగంపై నోరుమెదపడం లేదు. రెండు వైపులు ఒకేసారి చేపట్టాలని కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విజ్ఞప్తి చేసినా.... కేంద్రం నుంచి ఎలాంటి స్పందన లేదు. దాంతో తెలంగాణ ప్రభుత్వం సొంతంగా నిర్మించనుందా అనే చర్చ మొదలైంది. నిధుల సేకరణకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది ప్రాంతీయ వలయరహదారి దక్షిణభాగం నిర్మాణంపై రాష్ట్రప్రభుత్వం వడివడిగా అడుగులు వేస్తోంది. డీపీఆర్ తయారీకి ఇప్పటికే టెండర్లు ఆహ్వానించింది. మొదటిసారి ఒక్క బిడ్ కూడా దాఖలు కాకపోవడంతో రెండోసారి మళ్లీ టెండర్లు పిలవగా...మార్చి 9 వరకు గడవు ఉంది. దక్షిణభాగం పనులకు సుమారు రూ.14 వేల కోట్లు అవసరమని ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. నిధులు సేకరణ, ప్రాజెక్ట్ మానిటరింగ్ యూనిట్ కోసం రాష్ట్ర ప్రభుత్వం టెండర్లు సైతం పిలిచింది. అలాగే వ్యూహాత్మక రోడ్‌మ్యాప్‌కు సలహాలు, సూచనలు ఇవ్వడానికి సైతం టెండర్లు ఆహ్వానించింది. ప్రాంతీయ వలయ రహదారి ఉత్తరభాగం నిర్మాణంపై ఆసక్తి చూపుతున్న కేంద్రం దక్షిణభాగంపై మాత్రం అంతగా ఆసక్తి చూపడం లేదు. దీంతో కేంద్రం చేతులెత్తేస్తే...రాష్ట్ర ప్రభుత్వమే ఈ పనులు చేపట్టేందుకు ఉన్న అవకాశాలను సైతం రేవంత్‌రెడ్డి సర్కార్ ఆలోచిస్తోంది. నిధులు సమీకరణం ఎలా చేయాలన్నదానిపై దృష్టిసారించింది. ఇప్పిటికే పలుమార్లు దక్షిణభాగం పనులు తామే చేపడతామని సైతం ప్రకటించింది. నిధుల సమీకరణ కోసం ప్రపంచ బ్యాంకు, జైకా, ఏడీబీ సాయం తీసుకోవాలని యోచిస్తుంది. దక్షిణభాగం పనులు చేపట్టాలని కేంద్రాన్ని కోరుతూనే... ప్రత్యామ్నయంగా రాష్ట్రప్రభుత్వం సైతం తన పని తాను చేసుకుంటూపోతోంది. డీపీఆర్, పీఎంయూ, నిధుల సేకరణ వంటి వాటికి టెండర్లు పిలిచి...బిడ్ దక్కించుకునే కన్సల్టెన్సీ సంస్థ ఇచ్చే నివేదికనే కేంద్రానికి ఇచ్చి దాని ఆధారంగా ఈ పనులు కొనసాగించే అవకాశాలు ఉన్నాయని రాష్ట్ర ఉన్నాతాధికారులు తెలిపారు...తెలంగాణ రీజనల్ రింగ్ రోడ్ ఉత్తరభాగం పనులకు ఇప్పటికే జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ టెండర్లు ఆహ్వానించింది. దీనికి సంబంధించి ఫిబ్రవరి 17న బిడ్‌లు తెరవనున్నారు. ఐదు ప్యాకేజీల్లో చేపట్టనున్న ఈ పనులు సంగారెడ్డి జిల్లాలోని గిర్మాపూర్ నుంచి యాదాద్రి భువనగిరి జిల్లాలోని తంగడ్‌పల్లి వరకు మొత్తం 161.518 కిలోమీటర్ల మేర సాగనున్నాయి. ఉత్తర భాగం పనులకే రూ.7,104.06 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేశారు. టెండర్లు దక్కించుకున్న సంస్థ రెండేళ్లలో ఈ పనులు పూర్తి చేయాలి.

అయితే ఉత్తరభాగం పనులతోపాటు దక్షిణభాగం పనులు సైతం సమాంతరంగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. దాదాపు 189.20 కిలోమీటర్ల మేర చేపట్టనున్న ఈ పనులకు రూ.14వేల కోట్లు ఖర్చవుతుందని అంచనా వేస్తోంది.ప్రాంతీయ వలయ రహదారి నిర్మాణంతో తెలంగాణ రూపురేఖలే పూర్తిగా మారిపోనున్నాయి. భూముల ధరలు పెరగడంతోపాటు స్థిరాస్థి వ్యాపారం వృద్ధి చెందనుంది. అలాగే తెలంగాణలోని ప్రతి నగరం, పట్టణానికి జాతీయ రహదారితో అనుసంధానం ఏర్పడనుంది. ముఖ్యంగా కేపిటల్ సిటీ హైదరాబాద్‌కు వచ్చే మార్గం సుగమం కానుంది. ఇప్పటికే అందుబాటులో ఉన్న ఓఆర్ఆర్...హైదరాబాద్‌కు మణిహారంగా మారింది. దేశంలోని ఏ రాజధానికి లేని విధంగా...రాజధాని చుట్టూ 150 కిలోమీటర్లకు పైగా నిర్మించిన ఈ ఎక్స్‌ప్రెస్ వేతో నగరంలో ట్రాఫిక్ సమస్యలు తగ్గడంతోపాటు...సమీపప్రాంతాలన్నీ అభివృద్ధి చెందాయి. ఇప్పుడు కొత్తగా నిర్మించనున్న ఆర్ఆర్ఆర్‌తో మరింత అభివృద్ధి సాధ్యమవుతుంది. ఈరెండు వలయ రహదారుల మధ్య ప్రాంతాన్ని తెలంగాణ ప్రభుత్వం వ్యూహాత్మక అభివృద్ధి ప్రాంతంగా భావిస్తోంది.

# మనోహరాబాద్ లో డ్రై పోర్టు

మెదక్, ఫిబ్రవరి 4,సముద్ర ప్రాంతాల్లో పోర్టులు (ఓడరేవులు) ఉంటాయనే విషయం తెలిసిందే. కానీ సముద్రం లేని చోట నిర్మించే పోర్టులనే డ్రై పోర్ట్ అంటారు. ఇటీవల దావోస్ లో పర్యటించిన సీఎం రేవంత్ రెడ్డి బృందం.. పెట్టుబడులను అట్రాక్ట్ చేసేందుకు తెలంగాణలో డ్రై పోర్ట్ నిర్మిస్తామని ప్రకటించిన సంగతి తెలిసిందే. ఆ పోర్టును మచిలీపట్నం రోడ్డు, రైలు మార్గాల ద్వారా అనుసంధానం చేస్తామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రకటనతో డ్రై పోర్ట్ అనేది ఆసక్తికరంగా మారింది. డ్రై పోర్ట్ గురించి డిస్కషన్ మొదలైంది.డ్రై పోర్ట్ అని ఎందుకు అంటారంటే.. ఇది సముద్రానికి దగ్గరగా ఉండదు. అందుకే అలా పిలుస్తారు. డ్రై పోర్టుని మల్టీ మోడల్ లాజిస్టిక్స్ సెంటర్ అని కూడా పిలుస్తారు. దీన్ని రోడ్డు, రైలు మార్గాల ద్వారా పోర్టులకు (ఓడ రేవు) కనెక్షన్ చేస్తారు. ఇక, ఇవి.. ఎక్స్ పోర్ట్, ఇంపోర్ట్ లకు ట్రాన్సిట్ హబ్స్ గా (రవాణ కేంద్రంగా) ఉంటాయి.కంటైనర్ యార్డులు, వేర్‌హౌస్‌లు, కార్గో నిర్వహణ సామాగ్రి, ఎక్స్ పోర్ట్, ఇంపోర్ట్ క్లియరెన్స్‌కు డ్రై పోర్ట్‌లో అధికార యంత్రాంగం, ఇతర వ్యవస్థ ఉంటుంది. సీ పోర్ట్ తరహాలోనే ఇక్కడా కస్టమ్స్ వ్యవస్థ ఉంటుంది. డ్రై పోర్ట్‌కు కనెక్ట్ చేసిన సీ పోర్ట్ ద్వారా వస్తువులు ఎగుమతి, దిగుమతి చేసుకోవచ్చు. డ్రై పోర్ట్ వల్ల సీ పోర్టులపై భారం తగ్గుతుంది.తెలంగాణలో డ్రై పోర్ట్ నిర్మాణంపై ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. ఇందుకోసం సంగారెడ్డి జిల్లా వేదిక కానుందని సమాచారం. తూప్రాన్ సమీపంలోని మనోహరాబాద్‌లో డ్రై పోర్ట్ నిర్మించనున్నారని తెలుస్తోంది. ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్య పద్ధతిలో.. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు సంయుక్తంగా డ్రై పోర్ట్ నిర్మిస్తాయట. ఇందుకోసం 350 ఎకరాల భూసేకరణ జరిగినట్లు సమాచారం.డ్రై పోర్ట్ నిర్మాణానికి మనోహరాబాద్ ప్రాంతాన్ని ఎంచుకోవడానికి కారణం లేకపోలేదు. మనోహరాబాద్ ప్రాంతం జాతీయ రహదారికి సమీపంలో ఉంటుంది. పైగా.. డ్రై పోర్ట్ ను రోడ్డు, రైలు మార్గం ద్వారా మచిలీపట్నం పోర్టుకు అనుసంధానించడానికి అనువుగా ఉంటుందట.తెలంగాణలో డ్రై పోర్ట్ నిర్మాణ ప్రతిపాదన ఇప్పటిది కాదు. రాష్ట్ర ఆవిర్భావం నుంచి దీని నిర్మాణం గురించి చర్చ నడుస్తోంది. 2015 జులైలో తెలంగాణ స్టేట్ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ లిమిటెడ్ డ్రై పోర్ట్ పై ఒక ప్రకటన చేసింది. నల్గొండ జిల్లాలో డ్రైపోర్ట్ ఏర్పాటుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రయత్నాలు కూడా చేసిందట. డ్రై పోర్ట్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వానికి, చైనాకు చెందిన నిర్మాణరంగ సంస్థకు 2015లో ఎంవోయూ కుదిరినట్టు సమాచారం. ఆ తర్వాత 2021 జులైలో నల్గొండ దగ్గర 1400 ఎకరాల్లో డ్రై పోర్ట్ నిర్మాణ ప్రతిపాదనకు కేసీఆర్ సర్కార్ ఆమోదం కూడా తెలిపిందట.డ్రై పోర్ట్‌తో అనేక ఉపయోగాలు..డ్రై పోర్ట్ వల్ల ఆర్థికంగా లాభంకార్గో నిర్వహణ, స్టోరేజ్, ప్రాసెసింగ్ స్థానికంగా చేసుకునే వెసులుబాటుమచిలీపట్నం పోర్టు ద్వారా ఎగుమతులు, దిగుమతులు

# ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లో భారీగా అనర్హుల దరఖాస్తులు

వరంగల్, ఫిబ్రవరి 4,రాష్ట్రంలో భూమిలేని వ్యవసాయ కూలీలకు ప్రభుత్వం ప్రతీయేటా రూ.12వేలు ఆర్థిక సాయం అందించేందుకు 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా' పథకాన్ని అమల్లోకి తెచ్చిన విషయం తెలిసిందే. ఈ పథకాన్ని గతనెల 26న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ పథకంలో అర్హత పొందాలంటే భూమి లేనివారై ఉండంతోపాటు 2023-24లో ఉపాధి హామీ పథకం కింద 20రోజుల పనిదినాలు పూర్తిచేసినవారై ఉండాలి. ఇప్పటికే భూమిలేని, ఉపాధి కూలీకి వెళ్తున్న పేద కుటుంబాలను ఎంపిక చేసిన ప్రభుత్వం.. వారి ఖాతాల్లో నగదు జమచేసే ప్రక్రియను ప్రారంభించింది. ఇందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా తొలి విడతలో 18,180 మంది ఖాతాల్లో రూ.6వేల చొప్పున రూ.10.90 కోట్లకుపైగా నగదును జమ చేసింది. అయితే, ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ నేపథ్యంలో మిగిలిన లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ నిలిచిపోయింది.ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంకు రాష్ట్ర వ్యాప్తంగా ఆరు లక్షలకుపైగా లబ్ధిదారులు ఎంపికయ్యే అవకాశం ఉంది. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా ఐదారు జిల్లాలు మినహా మిగిలిన అన్ని జిల్లాల్లో దరఖాస్తుల నమోదు ప్రక్రియ పూర్తయింది. ఈ పథకానికి 2,24,487 దరఖాస్తులు కొత్తగా వచ్చాయి. వాటిని పరిశీలించిన అధికారులు 19,193 దరఖాస్తులను పథకంకు అర్హత ఉన్నట్లు గుర్తించగా.. 1,44,784 అప్లికేషన్లు రిజెక్ట్ చేశారు. ఇంకా 49,542 దరఖాస్తులపై నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా 5,80,577 మందిని ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి అర్హులుగా ప్రభుత్వం గుర్తించింది. మరో 20 నుంచి 30వేల మంది అర్హుల జాబితాలో చేరే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా ఈ పథకం కింద ఆరు లక్షలకుపైగా లబ్ధిదారులు ఎంపికయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ప్రక్రియను మరో వారం రోజుల్లో పూర్తిచేయనున్నట్లు సమాచారం.భూమి ఉండి ఉపాధి పనులకు వెళ్తున్న వారుసైతం ఈ పథకానికి దరఖాస్తులు చేసుకుంటుండం వల్లనే అధిక సంఖ్యలో దరఖాస్తులు రిజెక్ట్ అవుతున్నాయని అధికారులు చెబుతున్నారు. అప్లికేషన్ల నమోదు, అర్హుల వివరాలను ప్రత్యేక పోర్టల్ లో ఎంట్రీ చేస్తున్నారు. ఇందులో లబ్ధిదారుల పేరు, ఆధార్ కార్డు వివరాలు నమోదు చేయగానే.. వారిపేరు మీద భూమి ఉందా.. లేదా అనే వివరాలు తెలిసిపోతాయి.దీంతో ఎవరిపేరు మీద అయిన భూమి ఉంటే ఆటోమేటిక్ గా ఆ దరఖాస్తు రిజెక్ట్ అవుతుంది.

కుటుంబంలో ఎవరికి భూమి ఉన్నా అనర్హులే..

జాబ్ కార్డు కలిగిన కుటుంబంలో ఏ ఒక్కరి పేరుమీద సెంటు భూమి ఉన్నా వారు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంకు అనర్హులుగా అధికారులు పేర్కొంటున్నారు. కుటుంబ యాజమానికి భూమి లేకుండా ఇతర కుటుంబ సభ్యులపై సెంటు భూమి ఉన్నా వారినీ లిస్ట్ నుంచి తొలగిస్తున్నారు. అయితే, ఇక్కడ అర్హత ఉన్నవారిని కొత్త సమస్య వేధిస్తోంది. వాస్తవానికి వారి పేరుమీద, కుటుంబ సభ్యుల పేరుమీద సెంటు భూమి లేకున్నా.. గతంలో భూమి ఉండి అమ్ముకున్నప్పటికీ రికార్డుల్లో కొందరి పేర్లు అలాగే వస్తున్నాయి. దీంతో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి అర్హత ఉన్నప్పటికీ వారి పేర్లను రిజెక్ట్ చేస్తున్నారు. ఈ సమస్యపై అధికారులకు అనేక ఫిర్యాదులు అందుతున్నాయి. ఇలాంటి వారు తహసీల్దార్ క్షేత్ర స్థాయిలో పరిశీలించి, భూమి విక్రయించినా రెవెన్యూ రికార్డుల్లో పేరు అలాగే ఉండటానికి గల కారణాలు సర్టిఫై చేసి వివరాలు ఎంపీడీవోకు ఇవ్వాల్సి ఉంటుంది. ఆ తరువాత ఎంపీడీవో అర్హులని ధ్రువీకరిస్తే వారికి పథకం ఫలాలు అందే అవకాశం ఉంది. అయితే, ప్రస్తుత పరిస్థితుల్లో అధికారులు ఆ మేరకు పెద్దగా దృష్టి పెట్టకపోవటంతో అర్హత ఉన్న చాలా మంది పథకానికి దూరమవుతున్నారు. మరోవైపు కుటుంబంలో ఒక్కరికే పథకం ఫలాలు అందుతాయి. ఈ క్రమంలో కుటుంబంలో ఇద్దరు అర్హులు ఉంటే వారిలో పెద్దవారికి అకౌంట్లలో నగదు జమ అవుతుంది. అర్హులై ఉండి భార్య చనిపోతే భర్తకు, ఆ కుటుంబంలో ఏ సభ్యుడు ఉన్నా వారి పేరున నగదు జమ చేయనున్నారు.

# 24 గంటల్లో చోరి సొత్తు స్వాధీనం

## అంతరాష్ట్ర ముఠా అరెస్టు


సికింద్రాబాద్.,తన కుమారుడి ఎంబీబీఎస్ సీటు కోసం దాచుకున్న సొత్తును దొంగలు అపహరించిన కేసును మహంకాళి పోలీసులు 24 గంటల్లోనే ఛేదించి నిందితులను కటకటాల్లోకి నెట్టారు. చోరీకి పాల్పడ్డ అంతర్రాష్ట్ర ముఠా సభ్యులను చాకచక్యంగా పట్టుకొని 28 లక్షల నగదు ను స్వాధీనం చేసుకుని నిందితులను రిమాండ్ కు తరలించినట్లు మహంకాళి ఏసిపి సర్దార్ సింగ్ తెలిపారు. ఓల్డ్ బోయగూడ లోని దీప్ ఇంజనీరింగ్ కంపెనీ లో రెండు రోజుల క్రితం అంతరాష్ట్ర దొంగల ముఠా సభ్యులు రాత్రివేళ షెటర్ తాళాలు పగలగొట్టి దుకాణంలోకి ప్రవేశించి లాకర్ లో దాచి ఉన్న 30 లక్షల నగదును అపహరించుకొని పారిపోయారు.బీహార్ కు చెందిన ప్రధాన నిందితుడు మురలీధర్ మోహన్ లాల్, ఉత్తరప్రదేశ్ కు చెందిన చంద్ర భాన్ పటేల్, ఉదయ్ రాజ్ సింగ్ లు గత ఐదు సంవత్సరాలుగా మహారాష్ట్ర నుండి వస్త్రాలను తీసుకువచ్చి జనరల్ బజార్ లో విక్రయించేవారని పోలీసులు తెలిపారు. ఈనెల 1వ తేదీ రాత్రి సమయంలో దీప్ ఇంజనీరింగ్ కంపెనీలో చోరీ చేసేందుకు సితార లాడ్జిలో ప్రణాళిక రచించినట్లు పోలీసులు తెలిపారు. చోరీ కేసులో ప్రధాన నిందితుడు మురలీధర్ మోహన్ లాల్ కీలక సూత్రధారిగా వ్యవహరిస్తూ చంద్ర భాన్ పటేల్, ఉదయ్ రాజ్ సింగ్ లతో దొంగతనం చేయించినట్లు విచారణలో వెల్లడైందని పోలీసులు పేర్కొన్నారు.

# పరిధి దాటేస్తున్న ఎమ్మెల్యేలు...ఎమ్మెల్సీలు

హైదరాబాద్, ఫిబ్రవరి 4, తెలంగాణలో రాజకీయాలు రంజుగా మారుతున్నాయి. ఇన్ని రోజులు అధికార ప్రతిపక్షాల మధ్య విమర్శలు, ఆరోపణలు, సవాళ్లు, ప్రతిసవాళ్లు, దూషణలు జోరుగానే సాగాయి.. ఇంకా సాగుతూనే ఉన్నాయి. ఈ పర్వం కొనసాగుతుండగానే అధికార కాంగ్రెస్ పార్టీలో లుక లుకలు మొదలయ్యాయి. కొంతమంత్రి నేతలు అధిష్ఠానానికి కొరకరాని కొయ్యలుగా మారుతున్నారు. మొన్నటివరకు ఒకరిద్దరు సీనియర్లు మాత్రమే సొంత పార్టీ మీద అసహనం వ్యక్తం చేయగా.. ఇప్పుడు జూనియర్లు కూడా మొదలుపెట్టేశారు. వాళ్లైనా కొంచెం ఆచీ తూచి మీడియా ముందు మాటలు వదిలేవారు కానీ.. అధిష్ఠానానికి ఏకు మేకై కూర్చున్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ మాత్రం.. సొంత ప్రభుత్వంపైనే దారుణమైన వ్యాఖ్యలు చేస్తుండటం ఇప్పుడు కాంగ్రెస్ శ్రేణులను తీవ్ర ఆగ్రహాన్ని తెప్పిస్తోంది.ఈ క్రమంలోనే.. కాంగ్రెస్ పార్టీ నేతలు తీన్మార్ మల్లన్నపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. హన్మకొండ వేదికగా నిర్వహించిన బీసీ రాజకీయ యుద్ధభేరీ సభలో తీన్మార్ మల్లన్న చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లోనే కాదు.. సొంతపార్టీలో అగ్గి రాజేస్తున్నాయి. బీసీ రాగం ఎత్తుకున్న తీన్మార్ మల్లన్న పార్టీలోని ఓ వర్గం నేతలపై అనుచిత వ్యాఖ్యలు చేయటం.. తీవ్ర చర్చకు దారితీశాయి. ఈ క్రమంలోనే.. కాంగ్రెస్ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఘాటుగా స్పందించారు.చింతపండు నవీన్ కుమార్ పరిధి దాటి మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నల్గొండలో స్వయంగా తాము డబ్బులు పెట్టి.. నవీన్‌ను ఎమ్మెల్సీగా గెలిపించుకున్నామని చెప్పుకొచ్చారు. కావాలనే ఓ వర్గాన్ని నవీన్ టార్గెట్ చేసి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తీన్మార్ మల్లన్నను వదిలే ప్రసక్తే లేదన్నారు. నవీన్‌పై తప్పకుండా పార్టీ అధిష్ఠానం చర్యలు తీసుకుంటుందని అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు.కాగా.. హన్మకొండలో నిర్వహించిన బీసీ రాజకీయ యుద్ధభేరి సభలో తీన్మార్ మల్లన్న సొంత పార్టీ నేతలపైనే అనుచిత వ్యాఖ్యలు చేయటం అగ్గిరాజేసింది. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీసీ నాయకుడే ముఖ్యమంత్రి కావటం ఖాయమని సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణకు రేవంత్ రెడ్డే చివరి ఓసీ సీఎం అని తీన్మార్ మల్లన్న వ్యాఖ్యానించారు. తెలంగాణకు బీసీలే ఓనర్లు అని చెప్పుకొచ్చిన మల్లన్న.. బీసీలు ఆర్థికంగా వెనకబడ్డారని చెప్పటం నిజం కాదన్నారు. అవసరమైతే బీఆర్ఎస్ పార్టీని కొనేంత డబ్బు బీసీల దగ్గర ఉందని చెప్పుకొచ్చారు.మరోవైపు.. బీసీ వర్గాలు ఏడాదికి రూ.1.20 లక్షల కోట్లు రాష్ట్ర ఖజానాకు జమ చేస్తుంటే.. ప్రభుత్వం మాత్రం కేవలం రూ.9 వేల కోట్లే కేటాయిస్తుందని తీన్మార్ మల్లన్న అగ్గిమీద గుగ్గిలమయ్యారు. మధ్యలో కొన్ని రాయలేని అనుచితమైన పదాలు కూడా వాడటం గమనార్హం.అన్ని ఎన్నికల్లో బీసీలు పోటీ చేసి ఐక్యంగా ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. తీన్మార్ మల్లన్న చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో దుమారం రేపుతున్నాయి. అసలు తీన్మార్ మల్లన్న ఏ పార్టీ అంటూ కామెంట్లు చేస్తున్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్సీ అయ్యిండి.. సొంత ప్రభుత్వంపై ఓ బహిరంగ సభలో ఇంత దారుణమైన కామెంట్లు చేస్తుంటే.. పార్టీ అధిష్ఠానం ఎలాంటి చర్యలు తీసుకోదా అంటూ ప్రశ్నలు సంధిస్తున్నారు.

# కేసీఆర్ పై కేడర్ లో తగ్గుతున్న విశ్వాసం ?

హైదరాబాద్, ఫిబ్రవరి 4, మాటల మాంత్రికుడు కేసీఆర్ మళ్లీ యాక్టివ్ అవుతానంటున్నారు. పబ్లిక్ మీటింగ్ పెట్టి మరీ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తానంటున్నారు. మనం కొడితే మామూలుగా ఉండదని సినీ డైలాగులు చెప్పి ఫాంహౌస్‌కి వచ్చిన కేడర్తో తెగ చప్పట్లు కొట్టించుకుంటున్నారు. అయితే ఎన్నికల్లో ఓటమి తర్వాత మాజీ ముఖ్యమంత్రి ప్రజాక్షేత్రంలో కనిపించడం మానేశారు. అప్పుడప్పుడు ఆయన మాట్లాడిన వీడియోలను పార్టీ నేతలు విడుదల చేయడమే గాని.. బడ్జెట్ సమావేశాల రోజున తప్ప కేసీఆర్ బయటకొచ్చింది లేదు. అట్లాంటిదిప్పుడు నెలాఖరులో బహిరంగ సభ అంటున్నారు. ఆయన ఫాంహౌస్ స్టేట్‌మెంట్‌పై గులాబీ శ్రేణుల్లోనే నమ్మకం కనిపించడం లేదంట. ఈ సారైనా సార్ మాట నిలబెట్టుకుంటారా అని పార్టీ కేడర్ తెగ చర్చించుకుంటుందంట.మన కొడితే దెబ్బ ఎంతగట్టిగా ఉంటుందో అధికార పార్టీకి చూపిద్దాం..ఇదీ మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పదేపదే ఇచ్చే స్టేట్‌మెంట్. ఎన్నికల్లో ఓటమి తరువాత ఆయన పెద్దగా బయటకు వచ్చి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించిన దాఖలాలు లేవు. బడ్జెట్ సమావేశం రోజున మినహాయించి కనీసం అసెంబ్లీకి కూడా రాకపోవటంతో గత ఏడాది కాలంగా బీఆర్ఎస్ నేతలు సైతం కేసీఆర్ తీరుపట్ల అసహనం వ్యక్తం చేస్తున్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు ప్రజల్లో తిరుగుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నప్పటికీ.. కేసీఆర్ మాత్రం ఫాంహౌస్‌కే పరిమితమవుతున్నారు.పార్టీ శ్రేణులు ఫాంహౌస్‌కి వెళ్లి




కలిసినప్పుడు మాత్రం ప్రభుత్వంపై విమర్శలు గుప్పించడం.. ఇక వస్తున్నా కాసుకోండి అంటూ హెచ్చరించడం.. ఆయన మాట్లాడే వీడియోను సదరు నేతలు సోషల్ మీడియాలో విడుదల చేయడం.. ఏడాదికాలంగా పరిపాటై పోయింది. కేసీఆర్ మాత్రం బయటకు వచ్చింది లేదు. తాజాగా.. మరోసారి కేసీఆర్ ఫాంహౌస్ నుంచి డైలాగ్ వీడియో రిలీజ్ అయింది. ఫిబ్రవరి చివరిలో పెద్ద సభ పెడదాం.. కాంగ్రెస్ పాలనను గమనిస్తున్నా.. నేను దెబ్బ కొడితే గట్టిగానే కొడతా అంటూ బీఆర్ఎస్ శ్రేణుల్లో కేసీఆర్ ఉత్సాహం నింపే ప్రయత్నం చేశారు. ఈ నెలాఖరులో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేస్తామని సెలవిచ్చారుకేసీఆర్ వ్యాఖ్యలతో బీఆర్ఎస్ నేతలు సంతోషపడుతున్నప్పటికీ.. అదే సమయంలో వారిలో అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయంట. ఏడాది కాలంగా ఇలాంటి విమర్శలే చేస్తూ ప్రజాక్షేత్రానికి దూరమైన కేసీఆర్ ఈ సారైనా ఆయన చెప్పిన విధంగా ఫిబ్రవరి చివరిలో బయటకు వచ్చి బహిరంగ సభలో ప్రసంగిస్తారా అన్న అనుమానం వేధిస్తుందంట. సొంత పార్టీ వారే ఆయనపై అంత అనుమాన పడుతుంటే.. మరోవైపు అధికారపక్షం నుంచి కేసీఆర్ వ్యాఖ్యలపై గట్టి రిటార్ట్‌లే పడుతున్నాయి.కొడితే తాను మామూలుగా కొట్టనన్న కేసీఆర్ వ్యాఖ్యలకు రేవంత్ కౌంటర్ ఇచ్చారు. గట్టిగా కొట్టడం సంగతి అటుంచితే.. ముందు సరిగ్గా నిలబడటం నేర్చుకోమని సీఎం రేవంత్ సలహా ఇచ్చారు. ట్విట్టర్లో లైకులు ఎక్కువగా వచ్చాయని కేసీఆర్ చెప్పుకుంటున్నారని, దీన్ని బట్టి ఆయన మానసిక స్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు సీఎం రేవంత్ రెడ్డి.అదలా ఉంటే కేసీఆర్ తాజా వ్యాఖ్యలను బీఆర్ఎస్ శ్రేణులే విశ్వసించడం లేదంట. ఇదిగో వస్తున్నా.. అదిగో వస్తున్నా అంటూ గత ఏడాది కాలంగా ఫామ్ హౌస్‌లో నుంచి ప్రకటనలు గుప్పించి కేడర్‌లో ఉత్సాహాన్ని నింపడానికి ఆయన చేస్తున్న ప్రయత్నాలు.. అంతిమంగా పార్టీ క్యాడర్ ను ఇబ్బందుల్లోకి నెట్టడానికి తప్ప మరెందుకూ పనికిరావడం లేదని పార్టీ శ్రేణులు బాహాటంగానే వ్యాఖ్యానిస్తున్నాయి. మరోవైపు.. కేటీఆర్, హరీశ్ రావులు నిత్యం ప్రజల్లో ఉంటూ పార్టీ నేతలకు అండగా ఉన్నామని భరోసా ఇస్తున్నారు. అయినా వారి మాటలను పట్టించుకోని కొందరు నేతలు ఆ పార్టీని వీడుతున్నారు. ఇలా బీఆర్ఎస్ పార్టీని వీడుతున్న వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది.కేసీఆర్ వైఖరితో రాష్ట్రంలో బీఆర్ఎస్ ఉనికే ప్రశ్నార్థకంగా మారుతుంది . అధికారం కోల్పోతే ఇక ప్రజలతో, పార్టీతో పనిలేదా అని గులాబీ శ్రేణులే చిర్రుబుర్రులాడుతున్నాయి. కనీసం అసెంబ్లీకి కూడా హాజరుకాకపోతుండటంతో ఇక కేసీఆర్ పనిఅయిపోయింది..

విజయ సారథి



# మొరాయిస్తున్న మన మిత్ర

విజయవాడ, ఫిబ్రవరి4,బటన్ నొక్కితే పౌర సేవలు అందిస్తానని యువగళం పాదయాత్రలో ప్రజలకు హామీ ఇచ్చానని దానిని నెరవేర్చేందుకు వాట్సాప్‌లోనే పౌర సేవల్ని అందించేందుకు మెటాతో వాట్సాప్ సేవల్ని అందుబాటులోకి తీసుకొచ్చినట్టు ఏపీ ఐటీ మంత్రి నారా లోకేష్ ప్రకటించారు. టెక్నాలజీ ఇంటిగ్రేషన్ కోసం మెటాతో పలు మార్లు చర్చలు జరిపామని, అక్టోబర్ 23, 24న ఒప్పందం చేసుకుని డిసెంబర్ నెలకల్లా సేవల్ని అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నా, నెల రోజులు ఆలస్యంగా వాట్సాప్ సేవల్ని ప్రారంభిస్తున్నట్టు లోకేష్ చెప్పారు.మొదటి విడతలో 161 సేవలు, రెండో విడతలో 360రకాల సేవల్ని వాట్సాప్‌లోనే అందిస్తామని చెప్పారు. సర్టిఫికెట్ల మీద క్యూ ఆర్ కోడ్‌లతో జారీ చేస్తామని, వాటిని స్కాన్ చేస్తే వాటి వివరాలు ఏపీ ప్రభుత్వ వెబ్‌సైట్‌లో ప్రత్యక్షం అవుతాయని, నకిలీ పత్రాలను సృష్టించే అవకాశం ఉండదని లోకేష్ వివరించారు. రెవిన్యూ, మునిసిపల్, ఎండోమెంట్ సేవల్ని వాట్సాప్‌లో అందిస్తామన్నారు. టీటీడీ మినహా అన్ని దేవాలయాల సేవల్ని వాట్సావ్‌లో అందిస్తామన్నారు.ఆర్టీసీ సేవలు కావాలంటే ఏఐ బోట్ సేవలు కూడా అందుబాటులోకి తీసుకు వస్తామన్నారు. పాదయాత్రలో ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజలకు ఎదురయ్యే చెడు అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ,ప్రజలకు సౌకర్యవంతంగా ప్రభుత్వ సేవలను అందుకునేలా వాట్సాప్ సాయంతో సర్టిఫికెట్లను అందించే ప్రక్రియకు శ్రీకారం చుట్టినట్టు లోకేష్ చెప్పారు.తొలివిడతలో 161 రకాల సేవల్ని వాట్సాప్ ద్వారా అందించేందుకు ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. భవిష్యత్తులో అన్ని రకాల ప్రభుత్వ సేవల్ని వాట్సాప్‌లోనే అందించేందుకు ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు.

తొలిరోజే వాట్సాప్ పేజీ క్రాష్?

మనమిత్ర పేజీని ప్రారంభించిన వెంటనే పెద్ద ఎత్తున ప్రజల నుంచి స్పందన లభించింది. ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా నేరుగా వాట్సాప్‌లోనే అన్ని రకాల సేవల్ని పొందవచ్చని ప్రకటించారు. గతవారం మనమిత్రను ప్రారంభించక ముందు కొంత స్పందించినా ఆ తర్వాత అది మొరాయించింది. పెద్ద ఎత్తున ప్రజలు రకరకాల సేవల కోసం ప్రయత్నించడంతో రద్దీ పెరిగినట్టు చెప్పారు. ఆ తర్వాత నాలుగైదు రోజులు గడిచినా పరిస్థితిలో మార్పు లేదు.వాట్సాప్ ద్వారా పౌర సేవల్ని రాష్ట్ర ప్రభుత్వం గత వారం లాంఛనంగా ప్రారంభించింది. దీనికోసం 95523 00009 నంబరు సేవ్ చేసుకుని వాట్సాప్‌లో ఆ నంబరులో కావాల్సిన సేవలు పొందవచ్చు. ఊతి అని మెసేజ్ చేయగానే సేవల జాబితా ప్రత్యక్షం అవుతుంది.తొలివిడతలో 161 రకాల సేవల్ని వాట్సాప్ మనమిత్ర ద్వారా నేరుగా ప్రజలకు అందిస్తారు. ఇందులో దేవాలయ సేవల బుకింగ్, ప్రజాఫిర్యాదుల స్థితిని తెలుసుకోవడం, ఏపీఎస్‌ఆర్టీసీ టిక్కెట్ల బుకింగ్, విద్యుత్ బిల్లుల చెల్లింపు, సిఎంఆర్‌ఎఫ్ సేవలు, రెవిన్యూ, హెల్త్, పోలీస్ శాఖల సేవలు ఉంటాయి. రాష్ట్రంలోని ప్రధాన ఆలయాల్లో లబించే సేవల్ని వాట్సాప్‌లోనే బుక్ చేసుకోవచ్చు.

పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ పోర్టల్ ద్వారా చేసిన ఫిర్యాదుల స్థితిని మనమిత్ర వాట్సాప్ పేజీలో తెలుసుకోవచ్చు. ఏపీఎస్‌ఆర్టీసీ టిక్కెట్ల బుకింగ్, రద్దు సేవల్ని పొందవచ్చు.ఏపీలోని మూడు టెలికం డిస్కమ్‌లకు సంబంధించిన విద్యుత్ బిల్లులలను చెల్లించవచ్చు. ముఖ్యమంత్రి సహాయ నిధి దరఖాస్తుల స్థితిని తెలుసుకోవచ్చు. సిడిఎంఏ సేవల్ని మనమిత్రలో పొందవచ్చు. రెవిన్యూ శాఖ ద్వా?రా అందించే పలు రకాల సేవల్ని వాట్సాప్‌లోనే పొందే అవకాశం ఉంటుంది. ఆరోగ్య శ్రీ సేవలకు సంబంధించిన సేవల్ని కూడా వాట్సాప్‌లోనే పొందవచ్చు. పోలీస్ శాఖ అందించే వివిధ రకాల సేవల్ని వాట్పాప్‌లోనే పొందవచ్చని ప్రకటించారు.ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్ళాల్సిన అవసరం లేకుండానే వాట్సాప్‌లోనే కావాల్సిన సేవలు లభిస్తాయని చెప్పారు. వాట్సాప్‌కు ఫిర్యాదు కూడా చేయాల్సిన పని లేకుండా సేవలు అందిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. వాట్సాప్ సేవల్ని ప్రారంభించిన తొలినాళ్లలో సాంకేతిక సమస్యలు ఎదురవుతాయని వాటిని అధిగమిస్తామని ప్రభుత్వం వివరించారు. మెటా పూర్తి ఉచితంగా ఏపీలో గవర్నెన్స్‌లో భాగస్వామ్యం వహిస్తోందని, ఇందుకోసం ప్రభుత్వ పర్యవేక్షణలో ఏపీలోనే సొంతంగా మెటా సర్వర్లను కూడా ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు.మనమిత్రను ప్రారంభించిన తొలినాళ్లలోనే మెటా సేవల్లో అంతరాయం కలగడంతో ప్రజల్లో అనాసక్తత నెలకొంది. జనన, మరణ ధృవీకరణలు వాట్సాప్‌లోనే వస్తాయని ప్రకటించారు. ప్రస్తుతం అందుబాటులోకి తెచ్చిన ఏ సేవల్ని ఎంచుకున్నా తిరిగి మెయిన్ మెనూకు వెళ్లిపోవడం, స్పందన లేకుండా ఉండిపోవడం వంటి సమస్యలు తలెత్తుతున్నాయి. వీలైనంత త్వరా వీటిని పరిష్కరించాల్సిన అవసరం ఉంది.

# కాకినాడ వినాయక వైన్స్ వినూత్న ఆఫర్

## లక్కు కోసం లిక్కర్

కాకినాడ, ఫిబ్రవరి 4,కాకినాడలోని వినాయక వైన్స్ నిర్వాహకులు వినూత్న ఆఫర్ ప్రకటించారు. మందు తాగండి .. థాయ్లాండ్ వెళ్లండి అంటూ ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. తమ దుకాణంలో అన్నిరకాల బ్రాండ్లు దొరుకుతాయని.. మద్యం కొన్న వారికి టోకెన్లు ఇస్తామని ప్రకటించారు. కావాల్సిన బ్రాండ్‌ను తాగడమే కాదు.. ఫ్రీగా థాయ్లాండ్ వెళ్లే అదృష్టాన్ని పరీక్షించుకోండి అంటూ ఆఫర్ ఇచ్చారు.మందుబాబులు తమ షాపులో లిక్కర్ కొంటే.. టోకెన్ ఇస్తామని.. వాటిని లాటరీ తీస్తామని చెబుతున్నారు. లాటరీలో పేర్లు ఉన్నవారికి కారు, బైక్, సెల్ఫోన్ వంటి గిఫ్టును కూడా ఇస్తామని ప్రకటించారు. లాటరీలో మొదటి బహుమతిగా.. థాయ్లాండ్ వెళ్లొచ్చు అంటూ ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. ఆ ఆఫర్ ఇప్పుడు ఏపీలోనే కాదు.. దేశవ్యాప్తంగా వైరల్ అవుతోంది. ఈ ప్రకటన చూసిన మందుబాబులు.. కిక్కు కోసం కాకున్నా.. లక్కు కోసం లిక్కర్ ఎక్కిస్తున్నారు.ఇప్పుడే కాదు.. గతంలోనూ వైన్స్ నిర్వాహకులు వివిధ ఆఫర్లు ప్రకటించారు. ఇటీవల అన్నమయ్య జిల్లా, రాజంపేట ప్రాంతాల్లో మద్యం దుకాణాల ముందు ఆఫర్ల బ్యానర్లు దర్శనమిచ్చాయి. 'ఈ షాపులో క్వాటర్ కొంటే.. మందు తోపాటు ఓ గుడ్డు, ఓ గ్లాసు, ఓ వాటర్ ప్యాకెట్ ఫ్రీ' అని బ్యానర్లు పెట్టారు. లిక్కర్ సేల్స్ పెంచుకోవడానికి వైన్ షాపుల నిర్వాహకులు ఈ ప్లాన్ వేశారు. ఈ ఆఫర్ ప్రకటించిన తర్వాత ఆయా షాపుల్లో లిక్కర్ సేల్స్ పెరిగాయని అంటున్నారు.ఏపీలో చాలాచోట్ల మద్యం షాపులకు టెండర్లు వేసిన వారు బయట నుంచి అప్పుతెచ్చి పెట్టుబడి పెట్టారు. తక్కువ వడ్డీకి తీసుకొచ్చినా.. లక్షలకు రెండు రూపాయలు ఉంటుంది. తక్కువలో తక్కువ రూ.20 లక్షల వరకు అప్పులు చేసిన షాపులు పెట్టిన వారు ఎందరో ఉన్నారు. ఆ అప్పునకు నెలకు రూ.40 వేలు వడ్డీ అవుతుంది. ఆ వడ్డీ, సిబ్బంది జీతాలు, షాపు నిర్వహణ ఖర్చులు.. అన్నీ కలిపి నెలకు లక్ష రూపాయలకు వరకు అవుతున్నాయని వ్యాపారులు చెబుతున్నారు.ఆ ఖర్చులన్నీ పోనూ లాభాలు రావాలంటే అమ్మకాలు భారీగా ఉండాలి. ఏదో ఆశించి టెండర్లు వేశామని.. కానీ అనుకున్న స్థాయిలో అమ్మకాలు లేవని వ్యాపారులు వాపోతున్నారు. అందుకే లాభాలు రాకపోయిన పర్వాలేదు.. కనీసం పెట్టిన పెట్టుబడి వచ్చినా చాలని ఇలాంటి ఆఫర్లు ఇస్తున్నట్టు మద్యం దుకాణాల నిర్వాహకులు చెబుతున్నారు.

# బరి తెగించిన ప్రైవేట్ వర్సిటీలు

గుంటూరు, ఫిబ్రవరి 4, (న్యూస్ పల్స్) తెలుగు రాష్ట్రాల్లో ప్రముఖ విద్యా సంస్థల్లో ఒకటైన కేఎల్ యూనివర్శిటీలో నాక్ ఏ ప్లస్ గ్రేడింగ్ కోసం ముడుపులు చెల్లించిన ఘటనలో సీబీఐకు దొరికి పోవడం కలకలం రేపింది. ప్రతిష్టాత్మక విద్యా సంస్థలో సరిగ్గా అడ్మిషన్లు మొదలయ్యే సమయానికి జరిగిన వ్యవహారం వెనుక ఏమి జరిగిందనేది ఆసక్తికరంగా మారింది. ఉమ్మడి ఏపీలో ప్రముఖ ఇంజనీరింగ్ కళాశాలల్లో ఒకటైన కేఎల్‌ఈ తర్వాత కాలంలో డీమ్డ్ వర్శిటీగా ఎదిగింది.విజయవాడకు దగ్గర్లో గుంటూరు జిల్లా వడ్డే శ్వరంలో ఉన్న కేఎల్ డీమ్డ్ విశ్వ విద్యాలయంలో యూజీసీ న్యాక్ తనిఖీలు గత నెలాఖర్లో జరిగాయి. నేషనల్ అసెస్మెంట్ అండ్ అక్రిడేషన్ కౌన్సిల్ తనిఖీలు నిర్వహించి యూనివర్శిటీకి గ్రేడింగ్ ఇవ్వాల్సి ఉంటుంది.ఐదేళ్ల పాటు ఈ గ్రేడింగ్ చెల్లుబాటులో ఉంటుంది. నాక్ గ్రేడింగ్ ఆధారంగా విద్యా సంస్థల్లో విద్యార్థులు అడ్మిషన్లు ఉంటాయి. ఈ క్రమంలో యూజీసీ తనిఖీల కోసం పంపించే నాక్ కమిటీలో తమకు అనుకూ లమైన ప్రొఫెసర్లే సభ్యులుగా ఉండటంతో పాటు యూనివర్శిటీకి అనుకూలంగా నివేదిక ఇచ్చేందుకు ప్రయత్నాలు చేశారు.దాదాపు నెల రోజులుగా జరుగుతున్న ఈ వ్యవహారంపై సీబీఐ మొదటి నుంచి దృష్టి సారించింది. కాలేజీలో సిబ్బందిలో నెలకొన్న అంతర్గత విభేదాల నేపథ్యంలో సీబీఐకు పక్కా సమాచారం ఎప్పటికప్పుడు అందినట్టు తెలుస్తోంది. దీంతో పాటు ఏటా నాలుగువేల మందికి పైగా కేఎల్ యూనివర్శిటీలో అడ్మిషన్లు పొందుతున్నారు. ప్రైవేట్ డీమ్డ్ యూనివర్శిటీలు యూజీసీ గ్రేడింగ్‌లు, రేటింగ్‌లను ప్రతిష్టాత్మకంగా భావిస్తుంటాయి. ఏపీలో ఇటీవల పెద్ద సంఖ్యలో ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీలు డీమ్డ్ యూనివర్శిటీలు, ప్రైవేట్ యూనివర్శిటీలుగా ఏర్పాటవుతున్నాయిప్రైవేట్/ డీమ్డ్ యూనివర్శిటీల నిర్వహణ మొత్తం అయా సంస్థల పర్యవేక్షణలోనే ఉంటుంది. అనుమతులు మాత్రం యూజీసీ, ఏఐసీటీఈ వంటి ప్రభుత్వ సంస్థల నుంచి పొందాల్సి ఉంటుంది. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వం, యూజీసీలు జారీ చేసే రేటింగులను ప్రైవేట్ కాలేజీలు ప్రతిష్టాత్మకంగా భావించి అడ్డదారిలో వాటిని పొందడం రివాజుగా మారింది. దాదాపు అన్ని ప్రైవేట్ యూనివర్శిటీలు ఇదే బాటలో గ్రేడింగులు, నాక్ రేటింగులను తెచ్చుకోవడం పరిపాటిగా మారింది.ప్రైవేట్ యూనివర్శిటీల మధ్య నెలకొన్న ఆధిపత్య పోరుతో పాటు, అంతర్గత కుమ్ములాట నేపథ్యంలో నాక్ కమిటీల పర్యటనలపై సీబీఐకు పక్కా ఆధారాలతో ఫిర్యాదులు అందాయి. దీంతో ఈ వ్యవహారంలో మొదటి నుంచి కన్నేసి ఉంచిన సీబీఐ పక్కా ఆధారాలు సేకరించి నాక్ తనిఖీలు జరిగే సమయంలో దాడులు చేసి గంటల వ్యవధిలో నిందితుల్ని రిమాండ్‌కు పంపింది.నాక్ కమిటీలో తమకు అనుకూలంగా నివేదిక ఇచ్చే వారు వచ్చేలా కేఎల్ వర్సిటీ యాజమాన్యం ముందుగానే వారితో కుమ్మక్కైంది. ఇందుకు యూజీసీ ప్రతినిధులతో ముందుగానే చర్చలు జరిపినట్టు సీబీఐ ఎఫ్‌ఐఆర్‌లో పేర్కొంది. ఈ కేసులో కేఎల్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఛైర్మన్‌తో పాటు డైరెక్టర్లు, న్యాక్ బృందంలో సభ్యులుగా ఉన్న వారిలో 10 మందిని సీబీఐ అరెస్ట్ చేసింది. వారిని ఆదివారం తెల్లవారుజామున విజయవాడలోని సీబీఐ కోర్టులో హాజరుపరిచారు. న్యాయస్థానం నిందితులకు 14 రోజులపాటు జ్యుడిషియల్ రిమాండ్ విధించడంతో వారిని విజయవాడ కోర్టుకు తరలించారు.కోనేరు లక్ష్మయ్య ఎడ్యుకేషన్ ఫౌండేషన్ (కేఎల్ ఎఫ్)ఛైర్మన్ కోనేరు సత్యనారాయణ, వైస్ ఛాన్సలర్ జీపీ సారథి వర్మలు.. న్యాక్ డైరెక్టర్ ఎం. హనుమంతప్ప, న్యాక్ మాజీ సలహాదారు ఎల్. మంజునాథరావు, సలహాదారు ఎం.ఎస్. శ్యామసుందర్‌లతో కలిసి కుట్రకు పాల్పడినట్టు సీబీఐ ఎఫ్‌ఐఆర్ పేర్కొంది. వారి ద్వారా సమాచారం తెలుసుకుని తమకు అనుకూలంగా ఉండే వారిని న్యాక్ తనిఖీ బృందంలో సభ్యులుగా చేర్పించుకున్నారు.జనవరి 18, 19 తేదీల్లో హనుమంతప్ప, మంజునాథరావులు విజయ వాడ రాగా, వారికి కోనేరు సత్యనారాయణ, జీపీ సారథి వర్మలు రూ.10 లక్షలు లంచంగా ఇచ్చారు. అందులో రూ.5 లక్షలు ఎం.ఎస్.శ్యామ్ సుందర్ వాటాగా ఇచ్చారు. మిగతా రూ.5 లక్షలు హనుమంతప్ప, మంజునాథరావులు తీసుకున్నారు.వారు ఇచ్చిన సమాచారంతో వర్శిటీ వైస్ ప్రెసిడెంట్ కోనేరు రాజా హరీన్, హైదరాబాద్ క్యాంపస్ డైరెక్టర్ ఎ. రామకృష్ణలు గత నెల 25న ఢిల్లీలో న్యాక్ తనిఖీ బృందం సభ్య సమన్వ యకర్త రాజీవ్ సిజారియాను ఢిల్లీలో కలుసుకున్నారు. న్యాక్ ఏ ప్లస్ గ్రేడింగ్ కోసం రూ.1.80 కోట్ల లంచం ఇవ్వాలని సిజారియా డిమాండ్ చేశారు. పలు దఫాలుగా జరిగిన చర్చల అనంతరం నివేదికను సమర్పించే సమన్వయకర్తకు అదనపు మొత్తం చెల్లించడంతో పాటు ఒక్కో సభ్యుడికి రూ.3 లక్షలు, ఒక ల్యాప్ ట్యాప్ చెల్లించేందుకు అంగీకరించారు. కమిటీ ఛైర్మన్ సమరేంద్రనాథ్ సాహు, రాజీవ్ సిజారియాలకు రూ.10 లక్షలు చొప్పున చెల్లించేలా ఒప్పందం చేసుకున్నారు. వివిధ మార్గాల ద్వారా లంచం సొమ్ము ముట్టజెప్పారు.తనిఖీల సమయంలో విజయవాడ న్యాక్ సమన్వయకర్త రాజీవ్ సిజారియా మరో రూ.60 లక్షలు డిమాండు చేశారు. దీంతో మరో రూ.15 లక్షలు చెల్లించారు. కమిటీ ఛైర్మన్ సమరేంద్రనాథ్ సాహు లంచం సొమ్ములో 75 శాతాన్ని బంగారం రూపంలో ఇవ్వాలని అడగ్గా వాటిని అలా మార్చి చెల్లించినట్టు పేర్కొన్నారు.సీబీఐ తనిఖీలు, అరెస్టుల నేపథ్యంలో కోనేరు లక్ష్మయ్య ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ప్రెసిడెంట్ కోనేరు సత్యనారాయణ శనివారం రాత్రి అనారోగ్యంతో విజయవాడ సూర్యారావుపేటలోని ఓ కార్పొరేట్ ఆసుపత్రిలో చేరారు.

# 40 శాతం ఓటింగ్ షేర్ పై ధీమా

కర్నూలు, ఫిబ్రవరి 4, వైసీపీ అధినేత వైఎస్ జగన్ కు గ్రౌండ్ రియాలిటీ పై ఇంకా అర్థమయినట్లు కనిపించడం లేదు. ఎందుకంటే ఆయన తన ఓటమిని సీరియస్ గా తీసుకోవడం లేదు. తనకు 40 శాతం ఓట్లు వచ్చాయని ధీమాగా ఉన్నారు. ఎన్నికలకు కొద్ది రోజులు ముందు పార్టీని యాక్టివ్ చేస్తే సరిపోతుందని ఆయన భావిస్తున్నట్లుంది. అందుకే పెద్దగా వైసీపీలో జరుగుతున్నపరిణామాలను ఆయన సీరియస్ గా తీసుకోవడం లేదు. అందివచ్చే ప్రతి అవకాశాన్ని మలచుకునే ప్రయత్నమూ చేయడం లేదు. టైమ్ అదే కలసి వస్తుందిలే అని గట్టిగా జగన్ భావిస్తున్నట్లుంది. అందుకే పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్నారన్న అభిప్రాయం వైసీపీ నేతల్లో కూడా వ్యక్తమవుతుంది.గత ఎన్నికల్లో తన నుంచి వెళ్లిపోయిన వర్గాలను తిరిగి చేర్చుకునే ప్రయత్నం ఈ ఏడు నెలల్లో జగన్ చేసినట్లు కనిపించడం లేదు. ఎందుకంటే ఆయన నాలుగు గోడల మధ్య మన ప్రభుత్వం మళ్లీ వస్తుందని చెప్పి ఆత్మానందం పొందుతున్నారు తప్పించి అంతకు మించిన మానవ ప్రయత్నం ఏదీ చేయడం లేదని పార్టీ నేతలే బహిరంగంగా చెబుతున్నారు. అధికారంలో ఉన్నప్పుడు మూడు రాజధానులంటూ నినదించిన జగన్ మూడు ప్రాంతాలకు న్యాయం చేస్తానని ప్రకటించారు. అయితే ఎన్నికల్లో ఓటమి తర్వాత ఇటు ఉత్తరాంధ్రలో గాని, అటు రాయలసీమలో గాని ఆయన పర్యటించింది లేదు. ప్రధానంగా రాయలసీమలోని కర్నూలు, అనంతపురం జిల్లాలకు ఇంత వరకూ ఏడు నెలల కాలంలో పర్యటించలేదు. అటు వైపు చూడకుండా... ఇక ఉత్తరాంధ్ర జిల్లాల వైపు కూడా ఆయన చూడలేదు. ఇలాగయితే ఎలా అని అనేక మంది వైసీపీ నేతలు ప్రశ్నిస్తున్నా వస్తున్నా అంటూ కాలయాపన చేస్తూ టైం గడిపేస్తున్నారు. ఇప్పటికే ఉత్తరాంధ్ర, ఉభయ గోదావరి, గుంటూరు, కృష్ణా జిల్లాల నుంచి అనేక మంది నేతలు పార్టీని వీడి వెళ్లారు. తాను అధికారంలో ఉన్నప్పుడు ఆ ప్రాంతాలకు తాను ఏంచేసిందీ చెప్పే ప్రయత్నం చేయలేకపోతే ఇక నేతల్లోనైనా ఎలా విశ్వాసం ఉంటుందని భావిస్తున్నారు. నేతలు కూడా డల్ గానే ఉన్నారు. ఉదాహరణకు ముద్రగడ పద్మనాభం వంటి నేతల ఇంటిపై దాడికి ప్రయత్నం జరిగితే కనీసం అక్కడకు వెళ్లి పలకరించే ప్రయత్నం కూడా జగన్ చేయకపోవడాన్ని కొందరు ప్రశ్నిస్తున్నారు. ఫోన్ లోనే పలకరించడాన్ని కూడా తప్పు పడుతున్నారు. గతంలో మాదిరిగానే ఉంటే ఓటర్లు తమ వద్దకు నడుచుకుని రావడం కలలో కూడా జరగదని చెబుతున్నారు. అయినా జగన్ మాత్రం వెయిట్ చేస్తున్నారు. ఎందుకో తెలియదు కానీ. అధికారంలోకి వస్తే తన కారణంగానేనని చెప్పుకునే వైసీపీ చీఫ్ ఓటమికి మాత్రం వేర్వేరు కారణాలు వెతుక్కోవడం కూడా లీడర్లకు నచ్చడం లేదు. జగన్ లోనే లోపం ఉందన్నది అందరికీ తెలిసిందే. రాజకీయ వ్యూహాలు గ్రౌండ్ చేయడంలో తేడా కొట్టిందనీ తెలుసు. కేవలం అభ్యర్థులను మార్చినంత మాత్రాన జనం ఆదరించరనీ తెలిసి వచ్చింది. కానీ ఇప్పుడు ఏం చేయాలన్నది మాత్రం వైసీపీ నేత వద్ద ఒక రూట్ మ్యాప్ లేకుండా పోయిందన్న కామెంట్స్ వైసీపీలో బలంగా వినిపిస్తున్నాయి.

# అసెంబ్లీకి వెళ్లకపోతే వేటేనా...

విజయవాడ, ఫిబ్రవరి 4,వైసీపీ అధినేత, పులివెందుల ఎమ్మెల్యే జగన్ అసెంబ్లీకి రాకపోతే అనర్హతా వేటు పడుతుందని డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు అన్నారు. ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. అరవై రోజుల పాటు అసెంబ్లీకి హాజరు కాకపోతే అనర్హతా వేటు ఆటోమేటిక్ గా పడుతుందని.. పులివెందులకు ఉపఎన్నికలు వస్తాయన్నారు. అయితే ఇక్కడ ఓ నిబంధన వర్తిస్తుందని ఆయన చెప్పారు. ముందుగా స్పీకర్ అనుమతి తీసుకుని గైర్హాజరు కావొచ్చు. ఎలాంటి అనుమతి లేకుండా సమాచారం లేకుండా మాత్రం అసెంబ్లీకి వెళ్లకపోతే సభ్యులపై అనర్హతా వేటు వేయవచ్చునని ఆయన ప్రకటించారు.వైఎస్ జగన్ లండన్ పర్యటన నుంచి తిరిగి వచ్చిన తరవాత ఆయన తన వ్యూహం మార్చుకున్నారని అసెంబ్లీకి హాజరయ్యే అవకాశం ఉందని వైసీపీ సోషల్ మీడియా ప్రచారం చేస్తోంది. ఆయన రావాలని తన వాదన వినిపించుకోవాలని రఘురామ అంటున్నారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారానికి మాత్రమే అసెంబ్లీకి వెళ్లారు. ఆ తర్వాత వెళ్లలేదు. ఆయన పార్టీ ఎమ్మెల్యేలను పంపడం లేదు. దాంతో అసెంబ్లీకి వెళ్లని ఎమ్మెల్యేలుగా వారు విమర్శలు ఎదుర్కొంటున్నారు. తనకు ప్రతిపక్ష హోదా ఇవ్వకుండా వేధిస్తున్నారని జగన్ అంటున్నారు. తాను తప్ప మరో పార్టీ ప్రతిపక్షంగా లేదని అలాంటప్పుడు తాను ప్రతిపక్షం కాకుండా మరేమిటని ప్రశ్నిస్తున్నారు. అయితే ప్రతిపక్షం కాదని ఎవరన్నారని..ప్రధాన ప్రతిపక్షం హోదా మాత్రం ప్రజలు ఇవ్వలేదని టీడీపీ నేతలంటున్నారు. జగన్ అసెంబ్లీకి హాజరవుతారని.. వైసీపీ వర్గాలు ప్రచారం చేస్తున్నాయి. ఈ నెలలోనే ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరగనున్నాయి. జగన్ లండన్ నుంచి వచ్చినప్పటి నుంచి ఈ ప్రచారం ఊపందుకుంది. తాజాగా ఆయన విజయవాడకు వచ్చారు. ఈ అంశంపై ఎమ్మెల్యేలకు ఏమైనా క్లారిటీ ఇస్తారో లేదో చూడాల్సి ఉంది. వైసీపీ సోషల్ మీడియా మాత్రం ప్రచారం చేస్తోంది. ఒక వేళ అనర్హతా వేటు వేస్తే ఉపఎన్నికలు వస్తాయి. ఉపఎన్నికల్లో పులివెందుల సీటు కోసం కూడా పోరాడాల్సి వస్తుంది. ఇప్పటికే అక్కడ నీటి సంఘం ఎన్నికల్లో కూడా పోటీ చేయలేకపోయారు. ఇది చాలా రిస్క్ అవుతుందని అనుకుంటున్నారు. జగన్ రిస్క్ లేకుండా ఒకటి, రెండు రోజుల్లో సభకు హాజరై ఆ తర్వాత మరో రెండు, మూడు సెషన్లు రాకుండా ఉండవచ్చని చెబుతున్నారు.అయితే హోదా ఇచ్చే వరకూ అసెంబ్లీకి కి వచ్చేది లేదని జగన్ ప్రకటించారు. హోదా ఇవ్వకపోవడం అధికార కూటమి తప్పని తనను అవమానిస్తున్నారని..అంటున్నారు.

# కోనసీమ రైతులకు సిరులు కురిపించిన కుంభమేళ


రాజమండ్రి, ఫిబ్రవరి 4,ప్రయాగ్‌రాజ్‌లో కుంభమేళా కోట్ల మంది ప్రజలు వెళ్లి పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. అక్కడ నదీమాతకు కురిడీ కొబ్బరిని ప్రసాదంగా సమర్పిస్తున్నారు. ఆలయాల వద్ద కూడా కొబ్బరి కాయలు కొడుతున్నారు. ఇవన్నీ ఎక్కడి నుంచి ఎగుమతులు అవుతున్నాయో తెలుసా? కేరళాను తలపించే కోనసీమ ప్రాంతం నుంచే. వందల లారీల సరకు ఇక్కడి నుంచి ఎగుమతి అవుతోంది. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల నుంచే అత్యధికంగా ఈ కొబ్బరి కాయల సరఫరా జరుగుతోందని అధికారులు చెబుతున్నారు. ఈ కుంభమేళా పుణ్యామని కోనసీమలో కురిడీ కొబ్బరి ధర ఒక్కసారిగా పెరిగిందని రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట కొబ్బరి మార్కెట్‌కు దేశవ్యాప్తంగా మంచి పేరుంది. ప్రతి రోజూ దేశం నలుమూలలకు ఇక్కడి నుంచి వందల సంఖ్యలో లారీలు ద్వారా కొబ్బరి ఎగుమతులు జరుగుతుంటాయి. అయితే ఇప్పుడు ప్రయాగ్‌రాజ్‌లో కుంభమేళాలో నదీమతల్లికి కురిడీ కొబ్బరి నైవేద్యంగా సమర్పించడం ఆనవాయితీ. దీంతో ఒక్కసారిగా కురిడీ కొబ్బరికి డిమాండ్ పెరిగింది. చాలా కాలం ఆశించిన స్థాయిలో ధర లేక ఇబ్బందులు పడ్డ కోనసీమ కొబ్బరి రైతులు కుంభమేళా కారణంగా లాభాల్లోకి వెళ్తున్నారు. ఇది ఎంతలా అంటే కొబ్బరి మార్కెట్‌లో ధర రూ.18 వేలు నుంచి రూ.20 వేలు వరకు పలుకుతుండడంతో గతంలో ఈ స్థాయి ధర ఎప్పుడూ పలకలేదని అంబాజీపేట కొబ్బరి వ్యాపారులు చెబుతున్నారు.కురిడీ కొబ్బరి కేవలం నూనె అవసరాలకోసమే ఉభయగోదావరి జిల్లాల్లో సుమారు 100 నుంచి 300 లారీల వరకు కొబ్బరి ఎగుమతులు జరుగుతున్నాయని రైతులు చెబుతున్నారు. వ్యాపారస్తులకు, రైతులకు, వినియోగదారులకు గతంలో కేవలం రూ.7 వేలకు పడిపోయిన కొబ్బరి ధర ఇప్పుడు రూ.18 వేలుకుపైబడి పలుకుతోంది. దీనిపై సంతోషం వ్యక్తం చేస్తున్నారు రైతులు. దీనికి కారణం తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో కొబ్బరి ఉత్పత్తి గణనీయంగా పడిపోవడంతో కోనసీమ కొబ్బరికి అమాంతంగా డిమాండ్ పెరిగింది. కుంభమేళాతో ఇప్పుడు డిమాండ్ బాగా పెరగడంతో కొబ్బరి రైతుల వద్ద కురిడీ కొబ్బరి కొరత ఉందని రైతులు చెబుతున్నారు..కొబ్బరి తోటల్లో పలు రకాల తెగుళ్లతో కొబ్బరి రైతులు తీవ్ర నష్టాలను చవిచూడాల్సిన పరిస్థితి తలెత్తింది. కొబ్బరి తోటల సస్యరక్షణ చర్యలకోసం లక్షల రూపాయలు ఖర్చు చేసినా ఆశించిన స్థాయిలో ధర లేకపోవడంతో కూడా నష్టపోతున్నారు. అయితే ఇప్పుడు కొబ్బరి ధర అమాంతంగా ఎగబాకడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. దీనికి ప్రధానంగా ప్రయాగరాజ్‌లో కుంభమేళాల్లో కోట్ల మంది భక్తులు కొబ్బరిని కొనుగోలు చేయడం ప్రధాన కారణంటున్నారు.



# మూలస్థానేశ్వర స్వామి వారిని దర్శించుకున్న మంత్రి ఆనం

నెల్లూరు, నెల్లూరు నగరంలోని మూలపేట శ్రీ మూలస్థానేశ్వర స్వామి వారిని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మంగళవారం దర్శించుకున్నారు. రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకొని శివాలయానికి విచ్చేసిన మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి అర్చకులు, అధికారులు వేద మంత్రోచ్చారణలతో పూర్ణకుంభ స్వాగతం పలికారు. మూలపేట శివాలయంలోని శ్రీ సూర్య భగవానుడిని దర్శించుకుని ప్రత్యేక అభిషేక పూజల్లో మంత్రి పాల్గొన్నారు.

# ఉదయాన్నే ఈ సంకేతాలు కనిపిస్తున్నాయా? అయితే డయాబెటిస్ తిష్ట వేసినట్లే!




డయాబెటిస్ అనేది శరీరంలో రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించే ఇన్సులిన్ హార్మోన్ ప్రభావితమయ్యే దీర్ఘకాలిక వ్యాధి. ఇన్సులిన్ సరిపడకపోతే లేదా శరీరం దానిని సరిగ్గా ఉపయోగించకపోతే రక్తంలో గ్లూకోజ్ స్థాయి పెరిగిపోతుంది, ఇది ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. డయాబెటిస్ ఉన్న వ్యక్తులు ఉదయాన్నే కొన్ని ప్రత్యేకమైన సంకేతాలను కనిపిస్తాయి. ఈ సంకేతాలను గుర్తించడం ద్వారా, డయాబెటిస్‌ను ముందుగానే గుర్తించి చికిత్స ప్రారంభించవచ్చు. డయాబెటిస్ రోగులలో ఉదయాన్నే కనిపించే సంకేతాలు: అధిక దాహం: డయాబెటిస్ ఉన్న వ్యక్తులు ఉదయాన్నే చాలా దాహంగా ఉంటారు. రాత్రిపూట ఎక్కువసార్లు మూత్రవిసర్జన చేయడం వల్ల శరీరం డీహైడ్రేట్ అవుతుంది, దీనివలన దాహం వేస్తుంది. ంతెలంగాణకు శుభవార్త చెప్పిన మోదీ, దశ తిరిగినట్టే తరచుగా మూత్రవిసర్జన: డయాబెటిస్ ఉన్న వ్యక్తులు రాత్రిపూట , ఉదయాన్నే తరచుగా మూత్రవిసర్జన చేస్తారు. రక్తంలో చక్కెర స్థాయి పెరగడం వల్ల మూత్రపిండాలు ఎక్కువ నీటిని ఫిల్టర్ చేస్తాయి, దీనివలన తరచుగా మూత్రవిసర్జన వస్తుంది. అలసట: డయాబెటిస్ ఉన్న వ్యక్తులు ఉదయాన్నే చాలా అలసిపోయినట్లు అనిపిస్తుంది. రక్తంలో చక్కెర స్థాయి పెరగడం వల్ల కణాలు శక్తిని ఉత్పత్తి చేయలేవు, దీనివలన అలసట కలుగుతుంది."హీరో, హీరోయిన్స్ సిక్రెట్‌గా తినే బ్రేక్ ఫాస్ట్ ఇదే!" తలనొప్పి: డయాబెటిస్ ఉన్న వ్యక్తులు ఉదయాన్నే తలనొప్పితో బాధపడవచ్చు. రక్తంలో చక్కెర స్థాయి హెచ్చుతగ్గుల కారణంగా తలనొప్పి వస్తుంది. : రథసప్తమి రథ గోవిందా.. పొటెత్తిన తిరుమల।5 కంటి చూపు మందగించడం: డయాబెటిస్ ఉన్న వ్యక్తులకు ఉదయాన్నే కంటి చూపు మందగించినట్లు అనిపించవచ్చు. రక్తంలో చక్కెర స్థాయి పెరగడం వల్ల కంటిలోని రక్త నాళాలు దెబ్బతింటాయి, దీనివలన చూపు మందగిస్తుంది. చేతులు , కాళ్ళలో తిమ్మిరి: డయాబెటిస్ ఉన్న వ్యక్తులు ఉదయాన్నే చేతులు, కాళ్ళలో తిమ్మిరిని అనుభవించవచ్చు. రక్తంలో చక్కెర స్థాయి పెరగడం వల్ల నరాలు దెబ్బతింటాయి, దీనివలన తిమ్మిరి వస్తుంది. జనీబీ ఓజీఎ ంశ్రీబనీ ఒతిఎవ "ఈ ఆహారాలతో క్యాన్సర్ రిస్క్... తినటం మానేయండి!" గాయాలు మానకపోవడం: డయాబెటిస్ ఉన్న వ్యక్తులకు గాయాలు మానడానికి ఎక్కువ సమయం పడుతుంది. రక్తంలో చక్కెర స్థాయి పెరగడం వల్ల రక్త ప్రవాహం తగ్గుతుంది, దీనివలన గాయాలు త్వరగా మానవు. చర్మంలో మార్పులు: డయాబెటిస్ ఉన్న వ్యక్తులకు చర్మం పొడిగా , దురదగా ఉండవచ్చు. రక్తంలో చక్కెర స్థాయి పెరగడం వల్ల చర్మం తేమను కోల్పోతుంది, దీనివలన చర్మం పొడిగా మారుతుంది. బరువు తగ్గడం: డయాబెటిస్ ఉన్న వ్యక్తులు కారణం లేకుండా బరువు తగ్గుతారు. రక్తంలో చక్కెర స్థాయి పెరగడం వల్ల శరీరం క్యాలరీలను ఉపయోగించలేకపోతుంది, దీనివలన బరువు తగ్గుతారు. ఈ సంకేతాలు డయాబెటిస్ యొక్క ఖచ్చితమైన సూచనలు కాకపోవచ్చు, కానీ అవి కనిపిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించడం ముఖ్యం. డయాబెటిస్‌ను ముందుగానే గుర్తిస్తే, చికిత్స విజయవంతమయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.

# హీరో, హీరోయిన్స్ సిక్రెట్‌గా తినే బ్రేక్ ఫాస్ట్ ఇదే!

చద్దన్నం.. ఈ పేరు వింటేనే చాలా మందికి నోరూరిపోతుంది. పల్లెటూర్లలో ప్రతి ఒక్కరికీ చద్దన్నం సుపరిచితమే. రాత్రి మిగిలిన అన్నాన్ని నీళ్లలో లేదా పెరుగులో నానబెట్టి ఉదయాన్నే తినడాన్ని చద్దన్నం అంటారు. దీన్ని పేదవాడి ఆహారంగా చాలా మంది భావిస్తారు. కానీ చద్దన్నంలో పోషకాలు అధికంగా ఉంటాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. దీనిని ఇప్పుడు సినీ నటీనటులు సైతం ఉదయాన్నే తింటున్నారు. జగపతిబాబు, సమంత, నిధి అగర్వాల్‌తో సహా పలువురు ప్రముఖులు కొన్ని సందర్భాల్లో వారే స్వయంగా వెల్లడించారు. చద్దన్నం తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.. అన్నంత పనీ చేసిన ట్రంప్-భారత్ కు బయలుదేరిన తొలి ఫ్లైట్..! చద్దన్నంలో పోషకాలు: చద్దన్నంలో కార్బోహైడ్రేట్లు, ప్రోటీన్లు, విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ముఖ్యంగా, ఇది విటమిన్ బి12 కు గొప్ప మూలం. దీనిలో విటమిన్ బి, ఐరన్, పొటాషియం , కాల్షియం వంటి ఖనిజాలను కలిగి ఉంటుంది. అంతేకాకుండా, చద్దన్నంలో ప్రోబయోటిక్స్ కూడా ఉంటాయి, ఇవి జీర్ణక్రియకు సహాయపడతాయి. చద్దన్నం తినడం వల్ల కలిగే కొన్ని ఆరోగ్య ప్రయోజనాలు"ఈ ఆహారాలతో క్యాన్సర్ రిస్క్... తినటం మానేయండి!" చద్దన్నంలో ఉండే ప్రోబయోటిక్స్ జీర్ణక్రియకు సహాయపడతాయి. ఇది మలబద్ధకం , ఇతర జీర్ణ సంబంధిత సమస్యలను నివారించడానికి సహాయపడుతుంది. దీనిలో కార్బోహైడ్రేట్లు పుష్కలంగా ఉంటాయి, ఇవి శరీరానికి శక్తిని అందిస్తాయి. ఇది రోజంతా చురుకుగా ఉండటానికి సహాయపడుతుంది. చద్దన్నం శరీరానికి చల్లదనాన్ని ఇస్తుంది. ఇది వేసవిలో వడదెబ్బను నివారించడానికి సహాయపడుతుంది. చద్దన్నంలో ఉండే పోషకాలు రోగనిరోధక శక్తిని పెంచడానికి సహాయపడతాయి. ఇది వివిధ రకాల వ్యాధుల నుండి శరీరాన్ని రక్షిస్తుంది.చద్దన్నంలో కాల్షియం పుష్కలంగా ఉంటుంది, ఇది ఎముకలను బలపరుస్తుంది. ఇది బోలు ఎముకల వ్యాధిని నివారించడానికి సహాయపడుతుంది. దీనిలోని పొటాషియం ఉంటుంది, ఇది రక్తపోటును నియంత్రించడానికి సహాయపడుతుంది. చద్దన్నంలో కేలరీలు తక్కువగా ఉంటాయి మరియు ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది. దీనిలో ఉండే కాల్షియం ఎముకలను బలపరుస్తుంది. జుట్టుకు పోషణను అందిస్తుంది , దానిని బలపరుస్తుంది. చద్దన్నం ఎలా తయారవుతుంది? జనీబీ ఓజీఎ ంశ్రీబనీ ఒతిఎవ "ఈ నూనె వాడితే నవ యవ్వనం, సౌందర్యం డబుల్!" రాత్రి వండిన అన్నాన్ని నీటిలో లేదా పెరుగులో నానబెట్టి ఉదయాన్నే తినడాన్ని చద్దన్నం అంటారు. ఇలా నానబెట్టడం వల్ల అన్నంలో కొన్ని మార్పులు జరుగుతాయి, ఇవి ఆరోగ్యానికి మేలు చేస్తాయి. దీనిని ఉదయాన్నే ఖాళీ కడుపుతో తినడం మంచిది. మీరు దీన్ని పెరుగుతో లేదా నీళ్లతో కలిపి తినవచ్చు. మీరు కావాలంటే కొంచెం ఉప్పు మరియు ఉల్లిపాయ కూడా కలుపుకోవచ్చు.



# ఈ నూనె వాడితే నవ యవ్వనం, సౌందర్యం డబుల్!


లామంది నేటి రోజుల్లో అందం కోసం చాలా ప్రయత్నాలు చేస్తున్నారు. రకరకాల మాయిశ్చరైజింగ్ ప్రొడక్ట్స్ ఉపయోగిస్తున్నారు. అంతే కాదు చాలా యాంటీ ఏజింగ్ క్రీములను కూడా ఉపయోగిస్తున్నారు. ముఖం మీద ముడతలు రాకుండా, అకాల వృద్ధాప్యం రాకుండా చాలా జాగ్రత్తలే తీసుకుంటున్నారు. అయితే వృద్ధాప్యం త్వరగా రాకుండా నివారించటం కోసం కొన్ని రకాల ఆయిల్స్ వాడుతున్నారు. అటువంటి వాటిలో ఒక బెస్ట్ ఆయిల్ గురించి ఈ రోజు మనం తెలుసుకుందాం. గంధపు నూనెతో చాలా లాభాలు గంధపు నూనె యాంటీ ఏజింగ్ ఆయిల్ గా చాలా బాగా పని చేస్తుంది. గంధపుచెట్టు నుండి గంధపు నూనెను తయారు చేస్తారు. గంధపు చెక్కల నుండి తయారయ్యే ఈ సుగంధ భరితమైన గంధపు నూనె మన చర్మ ఆరోగ్యానికి ఎంతో దోహదం చేస్తుంది.. ఈ నూనె అన్ని శారీరక, మానసిక రుగ్మతల యొక్క చికిత్సల కోసం ఆయుర్వేద ఔషధాలలో ఉపయోగిస్తారు. గంధపు నూనెను మానసికంగా మనం రిలాక్స్ అవ్వటానికి ఉపయోగిస్తారు. తెలంగాణకు శుభవార్త చెప్పిన మోదీ, దశ తిరిగినట్టే గంధపు నూనె సహజమైన మాయిశ్చరైజర్ గంధపు నూనె ఒక అద్భుతమైన సహజమైన మాయిశ్చరైజర్ గా పనిచేస్తుంది. గంధపు నూనెలో యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉంటాయి. ఇది శరీరంపై వచ్చే రాష్ మరియు వాపు వంటి సమస్యలను నివారిస్తుంది. ఇది శరీరాన్ని డీహైడ్రేట్ గా ఉంచుతుంది.అన్నిటికంటే ముఖ్యంగా గంధపు నూనెలో ఉంటే యాంటీ ఆక్సిడెంట్లు యాంటీ ఏజింగ్ లక్షణాలు త్వరగా రాకుండా కాపాడతాయి. చర్మానికి, జుట్టుకు బెస్ట్ గంధం నూనె గంధపు నూనెలో యాంటీ బ్యాక్టీరియల్ తో పాటు యాంటీ ఫంగల్ లక్షణాలు ఉంటాయి. ఇవి మన ముఖంపై వచ్చే మొటిమలను నయం చేయడానికి చర్మం పై ఉన్న మచ్చలు, మరకలను తొలగించడానికి ఉపయోగపడతాయి. గంధపు నూనెలో ఆస్ట్రింజెంట్ గుణాలు ఉంటాయి. ఇవి చర్మ దృఢత్వాన్ని కాపాడుకోవడానికి ఉపయోగపడతాయి. చర్మానికి, జుట్టుకి, ఆరోగ్య సమస్యలకు చికిత్స చేయడానికి మాత్రమే కాకుండా దీనిని అందం ఇనుమడింప చేయడానికి కూడా ఉపయోగిస్తారు. 5 5 గంధపు నూనెతో ఈ సమస్యలకు పరిష్కారం గంధపు నూనెతో ఎగ్జిమా, సోరియాసిస్ వంటి అనేక చర్మ సంబంధిత సమస్యలు తగ్గుతాయి . ఇది చర్మం యొక్క అకాల వృద్ధాప్యాన్ని నివారిస్తుంది. త్వరగా ముసలితనం రాకుండా చేస్తుంది . గంధపు నూనెను రెగ్యులర్ గా ఉపయోగించడం వల్ల స్కిన్ టోన్ మెరుగుపడుతుంది . కాబట్టి అనేక సమస్యలకు గంధపు నూనె చక్కని పరిష్కారం. వాడే ముందు. కాస్త చేతికి రాసుకుని టెస్ట్ చేసుకున్నాకే మీ స్కిన్ కు సరిపడితేనే వాడండి.



# పాలల్లో అరటిపండు కలిపి తీసుకుంటే రక్తపోటునే కాదు.. ఇంకా మరెన్నో సమస్యలకు చెక్..!



పాలల్లో అరటిపండు కలిపి తీసుకోవడం అనేది చాలా మందికి ఇష్టమైన విషయం. ఇది రుచికరమైనది మాత్రమే కాకుండా, ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తుంది. ఈ కలయికలో అనేక పోషకాలు ఉంటాయి, ఇవి మన ఆరోగ్యానికి చాలా ముఖ్యమైనవి. పాలు - అరటిపండు రెండూ కూడా పోషకాలతో సమృద్ధిగా ఉంటాయి. పాలలో కాల్షియం, ప్రోటీన్, విటమిన్ డి , ఇతర ముఖ్యమైన పోషకాలు ఉంటాయి. అరటిపండులో పొటాషియం, ఫైబర్, విటమిన్ సి , విటమిన్ బి6 ఉంటాయి. ఈ రెండు కలిపి తీసుకోవడం వల్ల మన శరీరానికి అవసరమైన అనేక పోషకాలు అందుతాయి. తక్షణ శక్తి: అరటిపండులో సహజ చక్కెరలు ఉంటాయి, ఇవి శరీరానికి తక్షణ శక్తిని అందిస్తాయి. పాలలో ప్రోటీన్ ఉండటం వల్ల శక్తి మరింత సేపు నిలుస్తుంది. వ్యాయామం చేసే ముందు లేదా తర్వాత ఈ కలయిక తీసుకోవడం వల్ల శరీరం త్వరగా కోలుకుంటుంది. ఏపీకి భారీ వరం ప్రకటించిన మోదీ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది: అరటిపండులో ఫైబర్ అధికంగా ఉంటుంది, ఇది జీర్ణక్రియను మెరుగుపరచడానికి సహాయపడుతుంది. పాలలో ప్రోబయోటిక్స్ ఉంటాయి, ఇవి పేగులోని మంచి బ్యాక్టీరియాను పెంచడానికి సహాయపడతాయి. ఈ రెండు కలిపి తీసుకోవడం వల్ల జీర్ణ సంబంధిత సమస్యలు తగ్గుతాయి. ఎముకలను బలపరుస్తుంది: పాలలో కాల్షియం, విటమిన్ డి పుష్కలంగా ఉంటాయి, ఇవి ఎముకలను బలపరుస్తాయి. అరటిపండులో పొటాషియం ఉండటం వల్ల కాల్షియం నష్టం తగ్గుతుంది. ఈ రెండు కలిపి తీసుకోవడం వల్ల ఎముకలు మరింత ధృడంగా తయారవుతాయి. రక్తపోటును నియంత్రిస్తుంది: అరటిపండులో పొటాషియం అధికంగా ఉంటుంది, ఇది రక్తపోటును నియంత్రించడానికి సహాయపడుతుంది. పాలలో కాల్షియం కూడా రక్తపోటును తగ్గించడంలో సహాయపడుతుంది. ఈ రెండు కలిపి తీసుకోవడం వల్ల రక్తపోటు అదుపులో ఉంటుంది. "బరువును, బ్యాడ్ కొలెస్ట్రాల్ ను తగ్గించే మహత్తు దీనికే!" కండరాల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది: పాలలో ప్రోటీన్ మరియు అరటిపండులో కార్బోహైడ్రేట్లు కండరాల పెరుగుదలకు మరియు మరమ్మత్తుకు సహాయపడతాయి. వ్యాయామం తర్వాత ఈ కలయిక తీసుకోవడం వల్ల కండరాలు త్వరగా కోలుకుంటాయి. నిద్రను మెరుగుపరుస్తుంది: పాలలో ట్రిప్టోఫాన్ అనే అమైనో ఆమ్లం ఉంటుంది, ఇది నిద్రను మెరుగుపరచడానికి సహాయపడుతుంది. అరటిపండులో మెగ్నీషియం ఉండటం వల్ల కండరాలు సడలవుతాయి మరియు నిద్ర బాగా వస్తుంది. జుట్టు, చర్మానికి మంచిది: పాలు , అరటిపండు రెండింటిలోనూ విటమిన్లు మరియు ఖనిజాలు ఉంటాయి, ఇవి చర్మానికి ఆరోగ్యకరమైనవి. ఈ రెండు కలిపి తీసుకోవడం వల్ల చర్మం మెరిసేలా ఉంటుంది. జుట్టుకు మంచిది. ఈ రెండింటిలోనూ విటమిన్లు మరియు ఖనిజాలు ఉంటాయి, ఇవి జుట్టుకు కూడా మంచివి. ఈ రెండు కలిపి తీసుకోవడం వల్ల జుట్టు పెరుగుదల ఆరోగ్యంగా ఉంటుంది "చియా విత్తనాలను ఈ ఆహారాలతో కలిపి ఎట్టి పరిస్థితుల్లో తీసుకోవద్దు.. తిన్నారో?" అయితే కొంతమందికి పాలు , అరటిపండు కలిపి తీసుకోవడం వల్ల జీర్ణ సంబంధిత సమస్యలు రావొచ్చు. అలాంటి వారు ఈ కలయికను నివారించాలి. మీకు ఏవైనా ఆరోగ్య సమస్యలు ఉంటే, ఈ కలయికను తీసుకునే ముందు డాక్టర్‌ను సంప్రదించడం మంచిది.




# లేడీ డాన్ గా సీనియర్ బ్యూటీ



బాలీవుడ్ నటి హ్యూమా ఖురేషీ ఎన్నో వైవిధ్యమైన పాత్రలతో తనకంటూ ప్రత్యేకతను చాటుకున్న సంగతి తెలిసిందే. ఎలాంటి పాత్రలోనైనా పరకాయ ప్రవేశం చేయగల నటి. యాక్షన్ , థ్రిల్లర్, ఎమోషనల్ డ్రామా ఇలా రకరకాల బ్యాక్ డ్రాప్ లో విభిన్న పాత్రలతో ప్రేక్షకులను అలరించింది. నటనతో విమర్శకుల ప్రశంసలందుకుంది. నటిగా తానో బ్రాండ్ అని బాలీవుడ్ లో ఎప్పుడో ముద్ర వేసింది. హాలీవుడ్ లో సైతం అమ్మడు సత్తా చాటింది. డెబ్యూతోనే ప్రశంసలందుకుంది. తాజాగా హ్యూమా ఖురేష్ మరో ప్రయోగానికి రెడీ అయింది. 'ఢిల్లీ క్రైమ్' సిరీస్ తో విలనీగా ఎంట్రీ ఇవ్వడానికి రెడీ అవుతోంది. 'ఢిల్లీ క్రైమ్' సిరీస్ మంచి విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఇప్పుడా సిరీస్ నుంచి థర్డ్ పార్ట్ మొదలవుతుంది. దీనిలో భాగంగా హ్యూమా ఖురేషీని విలన్ పాత్రలో నటించే అవకాశం వచ్చింది. రిచీ మెహతా విలన్ పాత్రకు హ్యూమా అంగీకరిస్తుందా? లేదా? అన్న సందేహంతోనే వెళ్లింది. కానీ పాత్ర విన్న వెంటనే హ్యూమా ఒప్పుకున్న విషయం వెలుగులోకి వచ్చింది. ఇందులో నేరస్తుల ఆకట్టించే డీసీపీ వర్తిక చతుర్వేదిని హ్యూమా ఢీ కొట్ట బోతుంది. ఆ రెండు పాత్రలు నువ్వా? నేనా? అన్న రేంజ్ లో సాగుతాయని సమాచారం. అంతే సహజంగానూ ఆ పాత్రలు ఉంటాయని సిరీస్ వర్గాలంటున్నాయి. దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన నిజ జీవిత సంఘటనలు ఆధారంగా ఢిల్లీ క్రైమ్ మొదలైంది. ఇప్పటి వరకూ రిలీజ్ అయిన రెండు భాగాలు మంచి విజయం సాధించాయి. ఈ నేపథ్యంలో మూడవ భాగాన్ని తెరపైకి తెస్తున్నారు. షెఫాలీ షా, రసికా దుగ్గల్, రాజేష్ తైలాంగ్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇదే సిరీస్ లో మరికొంత మంది బాలీవుడ్ లో ఫేమస్ అయిన నటీనటులు, సింగర్లను కూడా భాగం చేయాలనుకుంటున్నారుట. ఆ వివరాలు త్వరలో బయటకు వస్తాయి. ఇంకా సిరీస్ లో చాలా మంది కొత్త వాళ్లు యాడ్ అవుతారని తెలుస్తోంది.


# సిద్ధు పాత సినిమాను మళ్లీ ఇలా..



'డీజే టిల్లు', 'టిల్లు స్క్వేర్' సినిమాలు యంగ్ హీరో సిద్ధు జొన్నలగడ్డ ఇమేజ్ ని అమాంతం పెంచేసాయి. ఒక్కసారిగా సిద్దుకి యూత్ ఫాలోయింగ్ కూడా ఈ చిత్రాలతో పెరిగిపోయింది. వీటి కంటే ముందు సిద్దు రొమాంటిక్ ఎంటర్టైనర్స్ చేశాడు. వాటిలో ఒకటి 'కృష్ణ అండ్ హిజ్ లీల'. ఈ మూవీ కరోనా లాక్ డౌన్ టైంలో డైరెక్ట్ నెట్ ఫ్లిక్స్ లో రిలీజ్ అయ్యింది.అయితే కరోనా సమయంలో రిలీజ్ కావడంతో ఎక్కువ యూత్ కి రీచ్ కాలేదు. రవికాంత్ పేరెపు దర్శకత్వంలో ఈ మూవీ తెరకెక్కింది. ఇందులో సిద్ధుకి జోడీగా శ్రద్ధా శ్రీనాథ్, సీరత్ కపూర్, షాలిని వడ్నికట్టి హీరోయిన్స్ గా నటించారు. అయితే ప్రస్తుతం సిద్ధుకి ఉన్న క్రేజ్ నేపథ్యంలో ఈ చిత్రాన్ని థియేటర్స్ లో రిలీజ్ చేయబోతున్నారు ఫిబ్రవరి 14న వేలంటైన్స్ డే స్పెషల్ గా ఈ మూవీని రిలీజ్ చేస్తున్నారు. రానా సమర్పణలో ఈ మూవీ థియేటర్స్ లోకి వస్తోంది. మూవీ ప్రమోషన్స్ ని కూడా రానా దగ్గరుండి చూసుకుంటున్నారు. యూత్ ఆడియన్స్ కి ఈ మూవీ బాగా కనెక్ట్ అయ్యే అవకాశం ఉందని అనుకుంటున్నారు. ఇక సినిమా పేరు కూడా మార్చేశారు. 'ఇట్స్ కాంప్లికేటెడ్' అనే టైటిల్ ని ఈ సినిమాకి ఫిక్స్ చేశారు. ఈ కొత్త టైటిల్ తో న్యూ రిలీజ్ పోస్టర్ కూడా విడుదల చేశారు. శ్రీచరణ్ పాకాల ఈ సినిమాకి మ్యూజిక్ అందించారు. రొమాంటిక్ కామెడీ ఎంటర్టైనర్ గా ఈ మూవీ ఉండబోతోంది. ఫిబ్రవరి 14న విశ్వక్ సేన్ 'లైలా', కిరణ్ అబ్బవరం 'దిల్ రుబా' సినిమాలు రిలీజ్ కావాల్సి ఉంది. అయితే ఈ సినిమాలు వాయిదా పడే అవకాశం ఉందనే టాక్ వినిపిస్తోంది. ఈ నేపథ్యంలో వాలంటైన్స్ డే స్పేస్ ని 'ఇట్స్ కాంప్లికేటెడ్' భర్తీ చేస్తుందని అనుకుంటున్నారు. మరోవైపు రామ్ చరణ్ 'ఆరెంజ్' సినిమాని మరోసారి రీరిలీజ్ చేయబోతున్నారు. అయితే 'ఆరెంజ్' కంటే సిద్దు సినిమాకి ఎక్కువ ఆదరణ రావొచ్చని అనుకుంటున్నారు. ఓటీటీలో ఈ చిత్రాన్ని చాలా మంది చూడలేదు. చూసిన వాళ్ళు కూడా బిగ్ స్క్రీన్ ఎక్స్ పీరియన్స్ కోసం థియేటర్స్ కి వెళ్లే ఛాన్స్ ఉందని అనుకుంటున్నారు. మరి రానా ఐడియా ఎంతవరకు వర్కౌట్ అవుతుందో చూడాలి.

# గేమ్ ఛేంజర్.. ఇది కరెక్ట్ కాదు..

టాలీవుడ్ స్టార్ హీరో రామ్ చరణ్ రీసెంట్ గా గేమ్ ఛేంజర్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం అందరికీ తెలిసిందే. కోలీవుడ్ ప్రముఖ దర్శకుడు శంకర్ తెరకెక్కించగా.. బాలీవుడ్ బ్యూటీ కియారా అద్వానీ, తెలుగమ్మాయి అంజలి ఫిమేల్ లీడ్ రోల్స్ పోషించారు. చరణ్.. వైవిధ్యమైన పాత్రల్లో యాక్ట్ చేశారు. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్ పై స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు హై బడ్జెట్ తో నిర్మించిన ఆ సినిమా.. అనేక ఏళ్ల పాటు షూటింగ్ జరుపుకుంది. ఎట్టకేలకు ఈ ఏడాది సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చింది గేమ్ ఛేంజర్. జనవరి 12వ తేదీన భారీ అంచనాల మధ్య థియేటర్లలో వరల్డ్ వైడ్ గా రిలీజ్ అయింది. కానీ అనుకున్న స్థాయిలో సినిమా మెప్పించలేకపోయింది. ఆడియన్స్ అంచనాలను అందుకోలేకపోయింది. దీంతో హీరో అండ్ క్యాస్టింగ్ ఖాతాల్లో ఫ్లాప్ వచ్చి చేరింది. అయితే సినిమా రిలీజ్ కు ముందు దిల్ రాజు.. శంకర్ తో కలిసి మంచి హిట్ కొడతానని అంచనా వేశారు. కచ్చితంగా మూవీ మెప్పిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కానీ అస్సలు అలా జరగలేదు. దీంతో సోషల్ మీడియాలో ట్రోల్స్ భారీగా కనిపించాయి. ఇప్పటికే టాలీవుడ్ లో వివిధ చిత్రాలు ఫ్లాప్ అయినా.. గేమ్ ఛేంజర్ విషయంలో మాత్రం ట్రోల్స్, మీమ్స్ ఓ రేంజ్ లో వచ్చాయి. అది యాంటీ ఫ్యాన్స్ చేశారో లేక నార్మల్ నెటిజన్లు అలా స్పందించారో తెలియదు కానీ కాస్తంత ఎక్కువే ఉన్నాయి. నిజానికి సినీ ఇండస్ట్రీలో ఏ హీరోకు అయినా దర్శకుడికి అయినా హిట్టులు, ఫ్లాపులు కామన్. ఎవరి కెరీర్ లో అయినా జరుగుతూనే ఉంటాయి. అలాంటి సమయంలో ట్రోల్స్ కనిపిస్తుంటాయి. కామెంట్స్ కూడా వినిపిస్తుంటాయి.. కానీ ఇప్పుడు గేమ్ ఛేంజర్ పై కామెంట్స్ చేసినట్లు.. ట్రోల్స్ చేసినట్లు ఎప్పుడూ జరగలేదని మెగా ఫ్యాన్స్ అంటున్నారు. టాలీవుడ్ ఇండస్ట్రీలోని పెద్దలు కూడా తెలుగు సినీ చరిత్రలో ఫ్లాప్ అయిన ఏకైక సినిమా గేమ్ ఛేంజర్ అన్న విధంగా ఎగతాళి చేయడం నిజంగా షాకింగ్ విషయమని చెబుతున్నారు. ఇలా మునుపెన్నడూ జరగలేదని.. గేమ్ ఛేంజర్ విషయంలో ఎందుకు జరిగిందోనని మాట్లాడుకుంటున్నారు. ఇది మంచి పరిణామం కాదని, సరైన పద్ధతి కాదని కామెంట్లు పెడుతున్నారు. మరి ఇప్పటికైనా ట్రోల్స్, మీమ్స్, కామెంట్స్ ఆగుతాయేమో వేచి చూడాలి.






# 12 ఏళ్ల కెరీర్‌లో పూజా హెగ్డే సంపాదన?

భారతదేశంలోని ప్రామిస్సింగ్ కథానాయికల్లో పూజా హెగ్డే ఒకరు. తెలుగు, తమిళం, హిందీలో అగ్రహీరోల సరసన నటించిన పూజా, కెరీర్ లో పలు బ్లాక్ బస్టర్ విజయాలను అందుకుంది. నేటితరంలో భారీ ఫాలోయింగ్, ప్రజాదరణ ఉన్న నటిగా గుర్తింపు తెచ్చుకుంది. దశాబ్దం పైగానే తన కెరీర్‌ని విజయవంతంగా కొనసాగిస్తోంది. 2012లో తమిళ చిత్రం 'ముగమూడి'తో పూజా హెగ్డే తెరంగేట్రం చేసింది. ఈ చిత్రంలో జీవా కథానాయకుడిగా నటించాడు. 2016 చిత్రం మొహెంజో దారోతో బాలీవుడ్‌లోకి అడుగుపెట్టే ముందు దక్షిణాదిలో అత్యంత డిమాండ్ ఉన్న కథానాయికలలో ఒకరిగా పూజా పేరు మార్మోగింది. తెలుగులో వరుణ్ తేజ్ సరసన 'ముకుంద' చిత్రంతో కథానాయికగా ఆరంగేట్రం చేసిన పూజా బ్యాక్ టు బ్యాక్ అక్కినేని హీరోల సినిమాల్లో నటించింది. ఆ తర్వాత వరుసగా చరణ్, ఎన్టీఆర్, బన్ని, ప్రభాస్, మహేష్, దళపతి విజయ్ వంటి అగ్ర హీరోల సరసన అవకాశాల్ని అందుకుంది. బాలీవుడ్ లో సల్మాన్ ఖాన్, హృతిక్ రోషన్ లాంటి అగ్ర హీరోల సరసన పూజా అవకాశాల్ని అందుకుంది. అన్న వివరాల్లోకి వెళితే షాకిచ్చే విషయాలు తెలిసాయి. పూజా ఒక్కో సినిమాకి రూ.3.5 -4.5 కోట్ల రేంజులో పారితోషికాలు అందుకుంటోంది. కమర్షియల్ ప్రకటనలతోను భారీగా ఆర్జిస్తోంది. పూజా తన సంపాదనను రియల్ ఎస్టేట్ లో పెట్టుబడులుగా పెడుతోంది. పూజా ఇప్పటికే ముంబైలోని బాంద్రా ప్రాంతంలో 3బీహెచ్‌కే సీఫేసింగ్ అపార్ట్‌మెంట్‌ను కొనుగోలు చేసింది. లైఫ్‌స్టైల్ ఆసియా కథనం ప్రకారం.. ఈ ఇంటి విలువ 6 కోట్లు. అలాగే హైదరాబాద్‌లో 4 కోట్ల విలువైన ఇల్లు ఉంది. ఈటైమ్స్ కథనం ప్రకారం.. ముంబైలో 45 కోట్ల విలువైన మరో 4000 చదరపు అడుగుల ఇంటిని కూడా పూజా హెగ్డే కొనుగోలు చేసింది. ఖరీదైన లగ్జరీ కార్లు పూజా సొంతం. పూజా దగ్గర 60 లక్షల విలువైన జాగ్వార్ కార్ ఉంది. అలాగే 2 కోట్ల విలువైన పోర్ష్చే కయెన్ కారు, 80 లక్షల విలువైన ఆడి క్యూ7 కార్ కూడా ఉన్నాయి. 2023లో 4 కోట్ల విలువైన రేంజ్ రోవర్ కారును కొనుగోలు చేసింది. అలాగే బ్రాండెడ్ బ్యాగులు, పర్సులు అంటే పూజాకు విపరీతమైన ఆసక్తి ఉంది. 1.4 లక్షల విలువైన ఎల్వి క్రోయిసెట్ హ్యాండ్‌బ్యాగ్ ని రెగ్యులర్ గా ధరిస్తుంది. 1.3 లక్షల విలువైన క్రిస్టియన్ డియోర్ హ్యాండ్‌బ్యాగ్,1.91 లక్షల విలువైన లూయిస్ విట్టన్ బ్యాగ్ ని కొనుగోలు చేసింది. పూజా హెగ్డే నికర ఆస్తుల విలువను పరిశీలిస్తే... ఈ బ్యూటీ ప్రధానంగా సినిమాలు, బ్రాండ్ ఎండార్స్‌మెంట్‌లతో భారీగా ఆర్జిస్తోంది. కొన్ని స్పెషల్ ఈవెంట్లతోను పూజా సంపాదిస్తోంది. దళపతి విజయ్ సరసన ఆమె 2022 చిత్రం బీస్ట్ విజయం సాధించాక తన పారితోషికాన్ని 14 శాతం మేర పెంచిందని కథనాలొచ్చాయి. 3.5 -4 కోట్ల మధ్య ప్రస్తుతం వసూలు చేస్తోందని కథనాలొచ్చాయి. ఇన్‌స్టాగ్రామ్‌లో 27.5 మిలియన్ల మంది ఫాలోవర్లతో బ్రాండ్ పబ్లిసిటీఆలోను పూజా దూసుకుపోతోంది. ఒక్కో బ్రాండ్ ఎండార్స్‌మెంట్ కోసం దాదాపు 40 లక్షలు వసూలు చేస్తుందని సమాచారం. పూజా హెగ్డే నెలవారీ ఆదాయం దాదాపు 50 లక్షల వరకూ ఉంటుందని కథనాలొస్తున్నాయి. ప్రస్తుతం పూజా నికర ఆస్తుల విలువ 50 కోట్లు. ఇదంతా స్వీయ ఆర్జన ద్వారా దక్కినది. అలాగే పూజా డాక్టర్లు, లాయర్ల కుటుంబం నుంచి నటనా రంగంలో ప్రవేశించిన సంగతి తెలిసిందే. తాను నటి అవుతానని అనుకోలేదు. కానీ అంది వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అగ్ర కథానాయికగా ఎదిగింది. ఇటీవల బ్యాక్ టు బ్యాక్ దళపతి విజయ్ సరసన అవకాశాలు అందుకుంటోంది. ఒక్కో సినిమాకి 4 కోట్లు తగ్గకుండా పారితోషికం అందుకుంటోంది.



## శివాలయం ఆలయానికి కంబాల శ్రీనివాసరావు రెండు లక్షల రూపాయలు భారీ విరాళం



.గోకవరం(విజయ సారథి): గోకవరం గ్రామ శివారులోని శ్రీ పర్వత వర్ధిని రామలింగేశ్వర స్వామి వారి శివాలయం ఆలయ వద్ద అభివృద్ధి పనులకు విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు రెండు లక్షలు రూపాయలు భారీ విరాళాన్ని కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలోనే శివాలయం వద్ద అభివృద్ధి పనులకు ఐదు లక్షల రూపాయలు విరాళం ప్రకటించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా తొలి విడత రెండు లక్షలు రూపాయలను సోమవారం రాత్రి గోకవరం తంటికొండ రోడ్డులోని సీఎండీ, బీజేపీ నియోజకవర్గ కార్యాలయం వద్ద ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. హిందూ ధర్మ పరిరక్షణకు, ఆలయాల అభివృద్ధికి, నిరుపేదల సంక్షేమానికి, ప్రజల కష్టాలను తీర్చడానికి నిరంతరం కృషి చేస్తూనే ఉంటానన్నారు. ప్రజలకు సేవ చేయడం కోసమే రాజకీయలోకి వచ్చినట్లు తెలిపారు. ప్రజలు సహాయ, సహకారాలు అందిస్తే గోకవరం గ్రామాన్ని అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు మామిడి అయ్యప్ప, ఇనకోటి బాపన్న దొర, వరసాల ప్రసాద్, డాక్టర్ వల్లూరి జగన్నాథరావు శర్మ, కట్టా కళ్యాణ్, ఉంగరాల మణిరత్నం, శివాలయ ఆలయ కమిటీ సభ్యులు, శివ, కనక రాజు, త్రిమూర్తులు, విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా సమీక్ష సమావేశం

కడప(విజయ సారథి):మంగళవారం కడప కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఆధ్వర్యంలో.. రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ, చేనేత జౌళి శాఖామంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి ఎస్.సవిత అధ్యక్షతన ప్రారంభమైన జిల్లా స్థాయి సమీక్షా కమిటీ సమావేశం.×× సమీక్షా సమావేశానికి. హాజరైన ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి, ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే.పుత్తా. కృష్ణ చైతన్య రెడ్డి, ప్రొద్దుటూరు ఎమ్మెల్యే వరద రాజుల రెడ్డి, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, మైదుకూరు ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ తదితరులు.× జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి, ఆర్థిక పరిస్థితులతో పాటు.. ప్రాధాన్యత రంగాలలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులు, విజన్ యాక్షన్ ప్లాన్ గురించి పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా జిల్లా ఇంచార్జి మంత్రికి వివరించిన జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి.× శాఖల వారీగా జిల్లాలో చేపడుతున్న కార్యక్రమాలు, ప్రగతి నివేధికలను, ప్రతిపాదనలనుమంత్రికి క్షుణ్ణంగా వివరించిన జాయింట్ కలెక్టర్ అదితిసింగ్, వివిధ శాఖల అధికారులు.

## రిటైర్డ్ ఉద్యోగులను పట్టించుకోక పోవడం దురదృష్టకరం....

కమాన్ పూర్ ,ఫిబ్రవరి 4, రిటైర్డ్ సింగరేణి కార్మికులను పట్టించుకోవడం దురదృష్టకరమనిసింగరేణి అల్ రిటైర్డ్ ఎంప్లాయిాన్ వెల్ఫేర్ అసోసియేషన్.తెలంగాణ రాష్ట్రం అధ్యక్షుడు గౌతమ్ శంకరయ్య అన్నారు.

ఎన్నోఒడిదుడుకులతో కొన్ని వందల కోట్ల నష్టాలలో ఉన్న సింగరేణి సంస్థను ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని రక్తాన్ని చెమటగా మార్చి అంచలంచలుగా ఎదగడానికి కృషి చేసి,ప్రపంచములో పేరు ఉన్న సంస్థలలో ఒకటిగా ఉండడానికి కృషి చేసి భారత దేశానికి వెలుగులు ఇస్తూ తెలంగాణ అభివృద్ధి లో భాగస్వాములైన రిటైర్డ్ సింగరేణి ఉద్యోగులను యాజమాన్యం కాని ప్రభుత్వాలు కాని పట్టించుకోక పోవడం దురదృష్టకరం అని స్పష్టం చేశారు. రిటైర్డ్ ఉద్యోగులు చాల మందిరూ. ఒక్కో రిటైర్డ్ కార్మికునికి ఎనిమిది వందల నుండి కేవలం 2000 వరకు పెన్షన్ తో ఎన్నో ఇబ్బందులతో కాలం ఎల్లధీయడం జరుతుంది అని పేర్కొన్నారు. 11 వ వేజ్ బోర్డుకు సంబంధించిన పెన్షన్ ఇంక రివైజ్ చేయకపోవడం వలన పెన్షనర్లుచాల ఇబ్బందులకు గురవుతున్నారు అని పేర్కొన్నారు. సి పి ఆర్ ఎం ఎస్ హెల్త్ కార్డులు చాల మందికి చివరి స్టేజి కి వచ్చినవి,హాస్పిటల్లో కూడా చాలా ఇబ్బందులు పెడుతున్నారు.కేంద్ర బొగ్గగనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి మరియు కోల్ బెల్టు కు సంబంధించిన ఎంపీ లు చొరతీసుకొని సింగరేణి టెటైర్డ్ ఉద్యోగుల పెన్షన్ కనీసం రూ.2000 వేలు ఉండే విధంగా, ఉద్యోగులు ప్రతి నెల తీసుకునే పెన్షన్ సంవత్సరానికి5 శాతం పెచ్చేవిధంగా,11 వ వేజ్ బోర్డుకు సంబంధించిన పెన్షన్ రెవైజ్ చేసి ఇప్పించే విధంగా మరియు సి పి ఆర్ ఎం యస్ హెల్త్ కార్డులు ద్వారా ఇచ్చే 8 లక్షల రూపాయలు ఇప్పుడు వచ్చే రోగాలకు సరిపోక చాల ఇబ్బందులు పడుతున్నారు అన్నారు.8 లక్షల రూపాయలు ఐపోయిన వారికి మరోసారి అవకాశం ఇచ్చే విధంగా కేంద్ర బొగ్గగనుల శాఖ మంత్రి వర్యులు కృషిచేసి రిటైర్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుకుంటున్నాము అని స్పష్టం చేశారు.

## పోలీస్ క్రీడల్లో రాణించిన డబ్ల్యూపిసిలు.

### అభినందించిన రామగుండం సిపి.

కమాన్ పూర్ ఫిబ్రవరి 4, మూడవ తెలంగాణ స్పోర్ట్స్ మీట్ లో కమాన్ పూర్ మహిళ పోలీసులు రాణించారు. ఇందులో కూరపాటి శ్రీలత కబడ్డీ తోపాటు యోగాలో రాణించి సిల్వర్ మెడల్ అవార్డులను అందుకుంది. ఈమెతో ఎలుకపల్లి జాహ్నవి జిమ్నాస్టిక్ లో వాల్టింగ్ టేబుల్ లో కాంస్య పథకం అందుకుంది. ఇటీవల కాళేశ్వరం జోన్ రామగుండం కమిషనరేట్ పరిధిలో జరిగిన కబడ్డీ పోటీల్లో రాష్ట్ర జట్టుకు కూరపాటి శ్రీలత క్యాప్టెన్సీ వహించారు. కబడ్డీలో రాణించి రాష్ట్ర స్థాయి వరకు వెళ్లారు. అలాగే యోగ పోటీల్లో సిల్వర్ మెడల్ సాధించి రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకొని మన్ననలను పొందారు. అలాగే ఎలకపల్లి జాహ్నవి జిమ్నాస్టిక్ వాల్టింగ్ టేబుల్ రాష్ట్ర స్థాయిలో రాణించి కౌశ్యపంథకాన్ని అందుకున్నారు. వీరిని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ గోదావరిఖని ఏసిపి మడత రమేష్, గోదావరిఖని టూ టౌన్ సిఐ నక్క ప్రసాదరావు కమాన్ పూర్ ఎస్సైలు కొట్టే ప్రసాద్ రవళి తో పాటు ఏఎస్ఐలు బాలాజీ నాయక్ రహీం ఖలీల్ ఖాన్ సిబ్బంది బాపన్న బాలు అభినందించారు.

# ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై రైతులను ప్రోత్సహించండి

### జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా



నంద్యాల(విజయ సారథి):ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో పంటలు పండించడం వల్ల అధిక లాభాలు వస్తాయని సేంద్రియ వ్యవసాయ పద్ధతులపై రైతులను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. మంగళవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ నరేంద్ర రెడ్డి, ఉద్యాన శాఖ అధికారి నాగరాజు డిఆర్డిఎ ప్రాజెక్టు శ్రీధర్ రెడ్డి డిపిఎం నరేంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో అధిక లాభాలను ఇచ్చే ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై రైతులను ప్రోత్సహించాలన్నారు. జిల్లాలో ప్రకృతి వ్యవసాయ పద్ధతులు అవలంబిస్తున్న తీరుతెన్నులను సమీక్షిస్తూ రైతుల అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి మండలంలో రైతుల అవగాహన కోసం ఐదు మోడల్ ప్రాజెక్టులు ఎంపిక చేయాలని సూచించారు. ఇందులో అంగన్వాడీ కేంద్రం, పాఠశాల, హాస్టల్, రెండు మహిళా స్వయం సహాయ సంఘాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ మోడల్స్ ప్రాజెక్టులు రైతులకు ప్రేరణగా నిలవడంతోపాటు ప్రకృతి వ్యవసాయ పద్ధతులు మరింత విస్తరించేందుకు ఉపయోగపడేలా ఉండాలన్నారు. సేంద్రియ వ్యవసాయ పద్ధతులు, ప్రకృతి వ్యవసాయం మరింత మెరుగుపరిచే దిశగా అధికారులు పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.

# ఎస్సీ, ఎస్టీ కాలనీలల్లోని దళితుల సమస్యలను గుర్తించండి

### జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా

నంద్యాల(విజయ సారథి):ఎస్సీ ఎస్టీ కాలనీలో నూతనంగా ఎంపికైన జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు సందర్శించి షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ జాతులు, అణగారిన వర్గాల ప్రజలపై దాడులు, అత్యాచారానికి గురైన బాధితులకు సత్వర న్యాయం, పరిహార చెల్లింపు తదితర సమస్యలను గుర్తించాలని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్, డిఆర్ఓ రాము నాయక్, సాంఘిక సంక్షేమ అధికారి చింతామణి, కమిటీ సభ్యులు బాల నాగన్న, నాగరాజు, కాశన్న, దేవదానం, రవికాంత్ బాబు, రమేష్ నాయక్, వెంకటేష్ నాయక్, నాగ నవీన్, మురళి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అత్యాచారానికి గురైన బాధితులకు సత్వర న్యాయం అందించడంతోపాటు నష్ట పరిహారం అందేలా చర్యలు తీసుకునేందుకు ఎస్సీ, ఎస్టీ కాలనీలలో కమిటీ సభ్యులు సందర్శించి దళితుల సమస్యలను తెలుసుకోవాలన్నారు. ఎస్సీ, బీసీ కార్పొరేషన్ల ద్వారా పేద దళిత వర్గాలకు రుణాలు అందించేందుకు ప్రభుత్వం ఇటీవలనే నిధులు మంజూరు చేసిందని ఆసక్తిగల నిరుద్యోగ యువత స్వయం ఉపాధి రుణాలు పొందేందుకు కమిటీ సభ్యులు చర్యలు తీసుకోవాలన్నారు. గత సమావేశంలో సూచించిన 17 కేసులకు సంబంధించిన కేసుల వివరాలను క్షుణ్ణంగా అధ్యయనం చేయాలన్నారు. కమిటీ సభ్యులు తమ పరిధిలోని అన్ని సంక్షేమ హాస్టల్లో టాయిలెట్లు, త్రాగునీరు, ఇతర మౌలిక వసతులపై సమీక్షించాలని కలెక్టర్ సూచించారు. కమ్యూనిటీ భవన నిర్మాణాల స్థానాలలో పిల్లలకు ఉపయోగపడే వాటిపై దృష్టి పెట్టాలన్నారు. 2022 ఏప్రిల్ నుండి సెప్టెంబర్ 2024 వరకు 232 కేసులు ఎఫ్ఐఆర్ నమోదు కాగా 380 మంది బాధితులకు సంబంధించి 5.19 కోట్ల రూపాయలను పంపిణీ చేశామని కలెక్టర్ తెలిపారు. అలాగే అక్టోబర్ 2024 నుండి డిసెంబర్ 2024 వరకు 40 కేసులు నమోదు కాగా 60 మంది బాధితులకు 63 లక్షల రూపాయలను పంపిణీ చేశామని కలెక్టర్ కమిటీ సభ్యులకు వివరించారు. ఇంకా 21 కేసులకు సంబంధించి కోటి రూపాయల పరిహార ప్రతిపాదనలను ప్రభుత్వానికి నివేదించామన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ఎస్సీ ఎస్టీ బ్యాక్ లాగ్ ఖాళీల వివరాలను తెప్పించుకోవాలని సాంఘిక సంక్షేమ శాఖ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. నంద్యాల పట్టణంలో బొమ్మల సత్రం అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు చుట్టూ సుందరీకరణ, మున్సిపల్ టౌన్ హాల్ లేదా చిన్న చెరువు కట్ట ప్రదేశాలలో అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు నిర్ణయం తీసుకొని ప్రతిపాదనలు వారంలోగా ఇవ్వాలని కమిటీ సభ్యులను సూచించారు.జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అత్యాచార కేసులను దాదాపుగా క్లియర్ చేశామన్నారు. ఎస్సీ ఎస్టీ అత్యాచార బాధితులు, ఇందుకు సంబంధించిన సాక్షులను కమిటీ సభ్యులు పర్యవేక్షిస్తూ నిజమైన కేసులకు శిక్షపడేలా చర్యలు తీసుకోవాలన్నారు. నిజ నిర్ధారణ కేసులకు శిక్ష పడితే నేరాలు తగ్గుముఖం పడతాయని ఎస్పీ తెలిపారు.సఫాయికర్మాచార్యుల సమస్యలను పరిష్కరిస్తాంసఫాయి కర్మచారులకు జీతభత్యాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. చెల్లిస్తున్న జీతాలలో ప్రావిడెంట్ ఫండ్ పోను చెల్లిస్తున్న జీతభత్యాలు స్లిప్పులను కర్మచారులకు ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. మున్సిపాలిటీ, ఆస్పత్రులు, దేవాలయాలలో సఫాయి కర్మచార్యులు దుస్తులు మార్చుకునేందుకు ప్రత్యేక గదులను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి,. డిఎంహెచ్వో వెంకటరమణ, డిసిహెచ్ఎస్ జఫ్రూల, తదితరులు పాల్గొన్నారు.


# వ్యవసాయ రంగాన్ని విస్మరించిన కేంద్ర ప్రభుత్వం బడ్జెట్...

### తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు చెల్పూరి రాము..

జమ్మికుంట ఫిబ్రవరి 4, తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు చెల్పూరి రాము. మంగళవారం రోజున ఇల్లంతకుంట మండల కేంద్రంలో చెల్పూరి రాము. మాట్లాడుతూ. శనివారం రోజున కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మల సీతారామన్ పార్లమెంటులో ప్రవేశపెట్టిన 50,65,345 మొత్తం కేంద్ర బడ్జెట్, రైతంగాన్నీ పేద ప్రజలను వంచన చేసి బడా కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేసే విధంగా ఉందని పేద ప్రజలకు ఆసరాగాలేని బడ్జెట్ ప్రవేశపెట్టారని అన్నారు, 2025-2026 బడ్జెట్ తమ రాజకీయ అవసరాలే ఉపయోగించుకున్నది తప్ప దేశ సమ్మిళిత అభివృద్ధిని ఏమాత్రం పట్టించుకున్నట్టు లేదని అన్నారు, రైతాంగం ఆదాయాన్ని రెట్టింపు చేసే హామీలో భాగంగా నిధుల కేటాయింపులు లేవని కిసాన్ సమాన్ నిధి ఊసే లేదని, ఎరువులు విత్తనాల సబ్సిడీ గాలికి వదిలేసిందని పంటల బీమా పథకానికి కేటాయింపుల్లో తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసుల ఆధారంగా కనీస గిట్టుబాటు ధరల చట్టం ఈ పార్లమెంటులో చేయాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. నూతన జాతీయ మార్కెటింగ్ విధానం రద్దు చేయాలని విద్యుత్తు సవరణ చట్టం ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వం పదే పదే వల్లేవేస్తున్న వికసిత్ భారత్ ఇలాంటి వైఖరితో సాధ్యమవుతుందా అని పునర్ సమీక్షించుకోవాలని అన్నారు. ఎన్నికలు ఉన్నా రాష్ట్రాలకు పెద్ద మొత్తంలో వరాలు ప్రకటించి ఎన్నికలు లేని రాష్ట్రాల పట్ల వివక్ష సరికాదన్నారు. దేశమంటే మట్టికాదోయ్ దేశమంటే మనసులోయి అంటూ ప్రసంగించిన నిర్మల సీతారామన్,దేశమంటే కొన్ని రాష్ట్రాలే అన్నట్టు బడ్జెట్ ప్రవేశపెట్టడం బాధాకరం అన్నారు. 10 సంవత్సరాల నుండి ఇదే ధోరణినీ ప్రదర్శిస్తూ రాజకీయ అవసరాలు తీర్చుకుంటున్నది కేంద్ర ప్రభుత్వం అని అన్నారు. 2024 ఆంధ్రప్రదేశ్ బడ్జెట్,2025 ఢిల్లీ బీహార్ రాష్ట్రాల కోసం బడ్జెట్ పెట్టారని,2026 యూపీ బడ్జెట్,2027 గుజరాత్ కోసం బడ్జెట్ పెడుతారా యావత్ దేశానికి సరిపోయే బడ్జెట్ ఎప్పుడు పెడతారని ప్రశ్నిస్తున్నామని అన్నారు.

## బిజెపి తొలితరం నేత, దక్షిణ భారతదేశం తొలి బీజేపీ ఎంపీ చందుపట్ల జంగారెడ్డి

### -నేడు ఆయన వర్ధంతి



భారతీయ జనతా పార్టీలో బిజెపి తొలితరం నేత, దక్షిణ భారతదేశం తొలి బీజేపీ ఎంపీ గా ఎమ్మెల్యేగా సేవలందించిన నాయకుడు చందుపట్ల జంగారెడ్డి, ఈయన 1935, నవంబరు 18న పరకాల గ్రామంలోజన్మించాడు. తెలంగాణ రాష్ట్రం వరంగల్ జిల్లా నివాసం హన్మకొండలో ఉన్నాడు. శ్రీమతి సుదేష్మాను 1953లో వివాహమాడాడు. తెలంగాణ ప్రాంతానికి హనుమకొండ నుంచే 1984 వరంగల్ జిల్లాలో కాదు అప్పటి మొత్తం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి లోక్ సభలో బీజేపీకి ప్రాతినిధ్యం వహించిన ఏకైక వ్యక్తి చందుపట్ల జంగారెడ్డి కావడం విశేషం. ఇక ఆ ఎన్నికల్లో వాజ్ పాయ్, అద్వానీ వంటి బీజేపీ అగ్రనాయకులందరూ పరాజయం పాలయ్యారు. ఆ భారతీయ జనతా పార్టీ జిల్లాలో మొదటి వ్యక్తి. జంగారెడ్డి కొద్ది రోజులు ప్రభుత్వ పాఠశాలలో హయ్యర్ సెకండరీ (టీచర్) బడిపంతులుగా పనిచేశాడు. పరకాల నియోజకవర్గం నుండి శాసనసభ్యునిగా భారతీయ జనసంఘ పార్టీ నుండి ఇండిపెండెంట్ బి. కైలాసం పై గెలిచి శాసనసభలో అడుగుపెట్టాడు. ఇదే పరకాల అసెంబ్లీ నియోజకవర్గం నుండి శాసనసభ్యునిగా మళ్ళి భారతీయ జనసంఘ పార్టీ నుండి 1972లో పోటీచేసి పింగళి ధర్మా రెడ్డి చేతిలో ఓటమి చెందాడు. తరువాత 1978లో మళ్ళీ పింగళి ధర్మా రెడ్డి పై శాసనసభ్యునిగా మళ్ళి భారతీయ జనసంఘ పార్టీ నుండి విజయం సాధించాడు. దీనికి వేదిక మాత్రం శాయంపేట అసెంబ్లీ నియోజకవర్గం అయింది. పరకాల అసెంబ్లీ నియోజకవర్గం ఎస్సి రిజర్వ్ కావడం మూలానా ఇద్దరు కూడా రెడ్డి సామాజికవర్గం వారు కావడం వలన పరకాల పక్కనే ఉన్న జనరల్ సీటు శాయంపేట అసెంబ్లీ నియోజకవర్గం నుండి తలపడ్డారు. 1984 లో భాజపా 543 నియోజకవర్గాలలో కేవలం రెండింటిని గెలుపొందింది ఒకటి అవిభాజ్య ఆంధ్ర ప్రదేశ్ లోని హనుమకొండ కాగా, ఏకే పటేల్ అనే బీజేపీ అభ్యర్థి గెలుపొందిన గుజరాత్ లోని మెహ్సానా నియోజక వర్గం రెండోది. హనుమకొండ నుంచే కాదు మొత్తం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం నుంచి లోక్ సభలో బీజేపీకి ప్రాతినిధ్యం వహించిన ఏకైక వ్యక్తి చందుపట్ల జంగారెడ్డి. మాజీ ముఖ్యమంత్రిగా, కాంగ్రెస్‌లో కీలక నేతగా దేశంలోనే ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టిన దివంగత మాజీ ప్రధాని పాములపర్తి వెంకట నరసింహారావు పై 54వేల పైచిలుకు ఓట్లతో విజయం సాధించి దక్షిణ భారతదేశం తొలి బీజేపీ తొలి పార్లమెంటు సభ్యుడుగా హనుమకొండ నుండి జంగారెడ్డి ఎంపికయ్యాడు. దక్షిణ భారతదేశం నుంచి ఆయనే తొలి బీజేపీ ఎంపీ కావడం ఓ రికార్డు. ఆ సమయంలో స్థానికుడు కావడం వలన అభిమానంతో జనం జంగారెడ్డిని ఆదరించారు. ఆ విజయం చరిత్ర పుటల్లో భద్రంగా ఉంది. 1989,1991,1996లో కాంగ్రెస్ పార్టీ నుండి కమాలుద్దీన్ అహ్మద్ చేతిలో జంగారెడ్డి భారతీయ జనతా పార్టీ నుండి పోటీచేసి ఓటమి చెందారు. జంగారెడ్డి 87 యేళ్ళ వయసులో అనారోగ్యంతో బాధపడుతూ 2022, ఫిబ్రవరి 5న హైదరాబాదులో మరణించాడు. ఆయనకు కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

## ముగిసిన దిల్ రాజు విచారణ.. ఆ వివరాలపై అధికారుల ప్రశ్నలు

టాలీవుడ్ స్టార్ ప్రడ్యూసర్, ఎఫ్ డిసి చైర్మెన్ దిల్ రాజు విచారణ ముగిసింది. ఆయన బ్యానర్ నుంచి రిలీజైన సినిమాల నిర్మాణ వ్యయం, ఆదాయం గురించి ఐటీ అధికారులు ఆరా తీసినట్లు తెలుస్తోంది. దిల్ రాజుకు సంబంధించిన బిజినెస్ అకౌంట్స్ వివరాలు అడిగినట్లు సమాచారం. రెండు గంటల పాటు అధికారులు ఆయనను విచారించారు.కాగా.. గత వారం దిల్ రాజు ఇంట్లో నాలుగు రోజుల పాటు ఐటి అధికారులు సోదాలు నిర్వహించారు. సోదాల అనంతరం వ్యాపారాలకు



సంబంధించిన వివరాలు తీసుకరావాలని దిల్ రాజుకు నోటీసులు పంపారు. జనవరి 21న శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్, మైత్రి మూవీ మేకర్స్, మ్యాంగో మీడియా సంస్థల్లో ఐటి అధికారులు సోదాలు నిర్వహించిన విషయం తెలిసిందే. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ఐటి సోదాలు అనేది కామన్.. అకౌంట్ బుక్స్ చెక్ చేసి స్టేట్‌మెంట్ తీసుకున్నారని, మా ఇంట్లో రూ.20 లక్షల లోపే డబ్బులు ఉన్నాయని దిల్ రాజు పేర్కొన్నారు.

## వ్యక్తి దారుణ హత్య

### బషీరాబాద్ నవల్గా గేటు వద్ద ఘటన

వికారాబాద్,ఓ వ్యక్తి తలపై గుర్తుతెలియని వ్యక్తులు బండరాళ్లతో మోది దారుణ హత్యకు పాల్పడ్డారు. ఈ సంఘటన తాండూరు నియోజకవర్గం బషీరాబాద్ మండలం నవల్గా గేటు సమీపంలో వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే.. నవల్గా గ్రామానికి చెందిన మాల శ్యామప్ప గ్రామ సమీపంలోని గేటు వద్ద హత్యకు గురయ్యారు. మంగళవారం ఉదయం గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న బషీరాబాధ్ ఎస్ఐ శంకర్ సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. గుర్తు తెలియని వ్యక్తులు శ్యామప్ప తలపై బండరాళ్లతో మోది హత్య చేసినట్లు అనుమానాలు వ్యక్తం చేశారు. సంఘటనా స్థలంలో ఎస్ఐ శంకర్ వివరాలను సేకరించారు.గ్రామస్తులతో మాట్లాడి హత్యకు గల కారణాలను ఆరా తీశారు. గ్రామానికి చెందిన శ్యామప్పను గుర్తుతెలియని వ్యక్తులు హత్య చేయడంతో స్థానికంగా ఈ సంఘటన కలకలం రేపింది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తాండూరులోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# ప్రత్తిపాడులో ఎమ్మెల్సీ ఎన్నికపై అవగాహన సదస్సు



కాకినాడ(విజయ సారథి):కాకినాడ జిల్లా ప్రత్తిపాడు టిడిపి కార్యాలయంలో నియోజకవర్గ శాసన సభ్యురాలు శ్రీమతి వరుపుల సత్యప్రభ ఆదేశాల మేరకు ఎమ్మెల్సీ ఎన్నికల అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సదస్సుకు నియోజవర్గ పరిశీలకులు గొంప కృష్ణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.. ఉభయగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా కూటమి పార్టీల నుండి పోటీ చేస్తున్న పేరాబత్తుల రాజశేఖరం ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా నియోజకవర్గ పరిశీలకులు కృష్ణ కోరారు.. కూటమి ప్రభుత్వము అధికారం చేపట్టాక రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు... చంద్రబాబు నాయుడు ఆహ్వానం మేరకు ఎందరో పారిశ్రామికవేత్తలు రాష్ట్రం వైపు చూస్తున్నారని, రాష్ట్రం లో పరిశ్రమల స్థాపనకు ముందుకు వస్తున్నారని అన్నారు.. మేధావి వర్గమైన గ్రాడ్యుయేట్ లు అందరూ రాజశేఖరనీ కి మద్దతు తెలపాలని అన్నారు.. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ఎన్డీఏ శ్రేణులుపాల్గొన్నారు.

# అనంత హార్టికల్చర్ కాంక్లేవ్" కార్యక్రమం కోసం పక్కాగా ఏర్పాట్లు చేపట్టాలి

అనంతపురం(విజయ సారథి):ఈనెల 5వ తేదీన జాతీయస్థాయిలో నిర్వహించే "అనంత హార్టికల్చర్ కాంక్లేవ్" కార్యక్రమం కోసం పక్కాగా ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. మంగళవారం అనంతపురం నగరంలోని బళ్లారి రోడ్ లో ఉన్న ఎంవైఆర్ కన్వెన్షనల్ హాల్ లో ఈనెల 5వ తేదీన నిర్వహించే "అనంత హార్టికల్చర్ కాంక్లేవ్" కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.×– ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నగరంలోని బళ్లారి రోడ్ లో ఉన్న ఎంవైఆర్ కన్వెన్షనల్ హాల్ లో బుధవారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు అనంత హార్టికల్చర్ కాంక్లేవ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. అన్ని శాఖల అధికారులు వారికి కేటాయించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించి అందరూ సమన్వయంతో పనిచేసి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన బ్రోచర్లను, ఐడి కార్డులను సిద్ధం చేయాలని డిపిఓకు సూచించారు. ఈ కార్యక్రమానికి ఎవరెవరు వస్తున్నారు అనేది ముందుగానే చూసుకొని వారికి ఒక అధికారిని అటాచ్ చేయాలని, అతిథులకు వసతి సౌకర్యాలు కల్పించాలని, ఇందుకోసం 23 మంది లైజన్ అధికారులను నియమించగా, వారికి శిక్షణ అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే వారికోసం భోజన ఏర్పాట్లు చక్కగా చేయాలని డిఎస్ఓను ఆదేశించారు. స్టేజిపై సీటింగ్ ఏర్పాట్లు చేయాలని అనంతపురం తహసీల్దార్ కు సూచించారు. ఈ కార్యక్రమానికి సంబంధించి పిపిటిని ఫైనలైజ్ చేయాలని, స్టాల్ ఏర్పాట్లు జాగ్రత్తగా చేయాలన్నారు. స్టేజిపై పుష్పాలంకరణ ఆకర్షనీయంగా చేపట్టాలన్నారు. అవసరమైన ఇంటర్నెట్ సౌకర్యం కల్పించాలని, రిజిస్ట్రేషన్ డెస్క్ ఏర్పాటు చేయాలని, కార్పొరేట్ స్థాయిలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఎలాంటి లోటుపాట్ల లేకుండా ఏర్పాట్లు సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు.–×ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, ఆర్డీఓ కేశవనాయుడు, అడిషినల్ ఎస్పి రమణమూర్తి, డిఎస్పి వెంకటేశ్వర్లు, హార్టికల్చర్ డిడి నరసింహారావు, వ్యవసాయ శాఖ జిల్లా అధికారి ఉమామహేశ్వరమ్మ, ఏపిఎంఐపి

### అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి
### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్



పిడి రఘునాథరెడ్డి, నగరపాలక సంస్థ కమిషనర్ మల్లికార్జున, జడ్పి సిఈఓ ఆర్.రామచంద్ర రెడ్డి, సిపిఓ అశోక్ కుమార్, డ్వామా పిడి సలీమ్ భాష, డిఆర్డిఏ పిడి ఈశ్వరయ్య, సైనిక సంక్షేమ శాఖ అధికారి తిమ్మప్ప, డిఐపిఆర్ఓ గురుస్వామి శెట్టి, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, డిపిఓ నాగరాజు నాయుడు, డిఎస్ఓ వెంకటేశ్వర్లు, ఎన్ఐసి డిఐఓ రవిశంకర్, డీఎస్డిఓ ప్రతాపరెడ్డి, డిటిడబ్ల్యుఓ రామాంజనేయులు, మార్కెటింగ్ ఏడి సత్యనారాయణ చౌదరి, హార్టికల్చర్ ఎడిఏ ఫిరోజ్ ఖాన్, హార్టికల్చర్ అధికారి పల్లవి, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రహదారి ప్రమాద బాధితులకు సహాయం చేయడం మనందరి బాధ్యత

### డిటిసి ఎస్ శాంత కుమారి,

కర్నూలు(విజయ సారథి):కర్నూల్ నగరంలోని 36 వ, జాతీయ రోడ్డు మాసోత్సవాలు 19 వ, రోజు కొనసాగుతున్నాయి,(గుడ్ సమరీటన్)అనే కార్యక్రమాన్ని డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ ఎస్ శాంత కుమారి ఆధ్వర్యంలో మంగళవారం మెడికవర్ హాస్పిటల్ లో, రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కర్నూల్ ట్రాఫిక్ సిఐ మన్సరుద్దీన్ హాజరయ్యారు, ఈ సందర్భంగా గుడ్ సమ్మరీటన్ అంటే ఆపదలో ఉన్న వ్యక్తికి సహాయం చేసే వ్యక్తి అనే అంశంపై ఆర్టీవో ఎల్ భారత్ చవాన్ మాట్లాడుతూ, డాక్టర్లకు హాస్పిటల్లో ఉన్న రోగుల బంధువులకు వివరించారు, అవి ఏమనగా రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు సంఘటన స్థలంలో ఉన్న ఎవరైనా సరే సహాయకుడు బాధ్యతగా అంబులెన్స్ ను పిలిపించి హాస్పిటల్ కు తరలించాలన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రహదారి ప్రమాదాల్లో గంటకు ఒకరు చొప్పున బలి అవుతున్నారు. రహదారి పైన ప్రమాదం జరిగినపుడు, ప్రమాద బాధితులను రక్షించడంలో మొదటి 60 నిమిషాలు ప్రమాద తీవ్రతను తగ్గించడానికి, మరియు మరణాలు తగ్గించడానికి చాలా కీలకమైనవి. రహదారి ప్రమాదం జరిగిన వెంటనే ఆ ప్రాంతంలో సంచరిస్తున్న వారెవరైనా బాధితులకు సహాయం చేసి హాస్పిటల్ కు తీసుకువెళ్ళటానికి సంకోచిస్తారు. సహాయం చేసిన వారిని కూడా మెడికో లీగల్ కేసులో భాగంగా పోలీసులు, హాస్పిటల్ సిబ్బంది ఇబ్బంది పెడతారనే భయంతో చాలా మంది సహాయం చేయడానికి కూడా సంకోచిస్తారు. రహదారి ప్రమాదాల్లో సహాయం చేసే వారికి రక్షణ కల్పించడానికి భారత ప్రభుత్వం నూతన చట్టం తెచ్చిందని ఆర్టీవో అన్నారు,× రహదారి ప్రమాద బాదితులకు సహాయకారిగా వచ్చిన వ్యక్తిని హాస్పిటల్ సిబ్బంది వేధించకూడదు. బాధితుడిని అడ్మిట్ చేసుకోవాలి గాని, సహాయకుని గుర్తింపుగాని, చిరునామా గాని అడిగి వేధించకూడదని డాక్టర్లకు తెలిపారు.× పోలీసు స్టేషన్లో కూడా కేసు విషయంలో సహాయకారిని ఏ విధమైన ఇబ్బందికరమైన ప్రశ్నలు అడగకూడదు. వారి సాక్ష్యం కోసం బలవంతం చేయకూడదన్నారు. తప్పని పరిస్థితుల్లో సాక్ష్యం కోసం స్వయంగా ముందుకు వచ్చిన సహాయకారిని సంబంధిత కోర్టు విచారణ ఒక రోజులోనే ముగించాలి. రెండవసారి పిలవకూడదు.× రహదారి ప్రమాద బాధితులకు సహాయం చేసిన వ్యక్తులకు గౌరవ సూచకంగా రూ. 5000/- మించకుండా పారితోషికం జిల్లా కలెక్టర్ మంజూరు చేయవచ్చు. వారి సేవలను



గుర్తిస్తూ వారికి ఒక యోగ్యతా పత్రం కూడా ఇస్తారన్నారు.× పైన పేర్కొన్న చట్టాలను అమలుపరచడం ఒక బాధ్యతగా ఈ హాస్పిటల్ యాజమాన్యం గుర్తిస్తుంది.× బాధితునికి సహాయం చేయడంలో సహాయకారి సేవలను సహృదయంతో ? సహాయకారిని ఇబ్బందికి గురి చేయకుండా బాధితునికి సహాయ చర్యలు వెంటనే చేపడతాం,ఈ కార్యక్రమంలో కర్నూల్ ట్రాఫిక్ సిఐ మనూస్రరుద్ధిన్ ఎంవిఐ లు కే రవీంద్ర కుమార్, ఎం వి సుధాకర్ రెడ్డి, అసిస్టెంట్ ఎంవిఐ లు వి బాబు కిషోర్, ఎన్ గణేష్ బాబు, డాక్టర్లు సునీల్ యాదవ్ టీవీ,హెచ్ ఓ డి ఆఫ్ ఎమర్జెన్సీ మెడిసిన్, మెడికవర్ హాస్పిటల్, డాక్టర్ జేషాన్ అహమ్మద్ రోడ్ సేఫ్టీ మెడికల్ ఆఫీసర్, ఆర్టిఏ కానిస్టేబులు, విజయ భాస్కర్, చలపతి, హోంగార్డులు, మెడికవర్ ఆసుపత్రి నిర్వాహకుడు మరియు సిబ్బంది, రోగుల బంధువులుప్రజలు తదితరులు పాల్గొ న్నారు.

# శ్రీ మఠంలో ఘనంగా రథసప్తమి వేడుకలు

### పంచ రథోత్సవాలకు పీఠాధిపతి ప్రత్యేక పూజలు



మంత్రాలయం(విజయ సాయి):మంత్రాలయం శ్రీ గురు రాఘవేంద్ర స్వామి మఠంలో పీఠాధిపతి ఆధ్వర్యంలో రథసప్తమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. రథసప్తమిని పురస్కరించుకొని శ్రీమఠం లో బృందావనానికి అర్చకులు పంచామృత అభిషేకాలు నిర్వహించారు. అనంతరం వివిధ రకాల పూలు బంగారు నవరత్న కవచాలు పట్టు వస్త్రాలతో అలంకరించారు. చెక్క బంగారు వెండి నవరత్న అంబారి రథోత్సవాల్లో వివిధ దేవత చిత్రపటాలను ఉంచి పండితుల వేద మంత్రోచ్చరణతో మంగళ వాయిద్యాలు నడుమ శ్రీ మఠం ప్రకారం చుట్టూ ఊరేగించారు. అంతకుముందు శ్రీ మఠం పీఠాధిపతి పంచ రథోత్సవాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి మంగళ హారతులు ఇచ్చారు. ఈ పవిత్ర ఘట్టాన్ని తిలకించడానికి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. కార్యక్రమంలో శ్రీ మఠం సహాయ మేనేజర్ ఐపీ నరసింహమూర్తి, రాజాచార్యులు, శ్రీ మఠం సిబ్బంది పాల్గొన్నారు.

# స్మశాన వాటిక కోసం ధర్నా

### జాతీయ రహదారిని దిగ్బంధం చేసిన గ్రామస్తులు

మంత్రాలయం(విజయ సారథి)మంత్రాలయం మండలం చెట్నేపల్లి గ్రామస్థులు మంత్రాలయం రాయచూర్ జాతీయ రహదారిపై మహా ధర్నా నిర్వహించారు. నిన్న దినం దళితులు హిందూ శ్మశాన వాటికను మార్చాలంటూ ధర్నా నిర్వహించారు. దీనిని నిరసిస్తూ మంగళవారం గ్రామస్థులు ఆందోళన చేపట్టారు. ఘటనా స్థలానికి ఎస్ఐ శివాంజల్, చేరుకొని గ్రామస్థులతో చర్చించారు. పోలీస్ రెవెన్యూ అధికారులు హామీ ఇవ్వడంతో గ్రామస్థులు ఆందోళనను విరమించారు. ట్రాఫిక్కు అంతరాయం: దీంతో మంత్రాలయం నుంచి మాధవరం మీదుగా రాయచూర్, ఆదోని వైపు వెళ్లాల్సిన వాహనాలు 5 కిలోమీటర్ల మేర ఆగిపోయాయి. తద్వారా ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగింది. రాఘవేంద్ర స్వామిని దర్శించుకుని తిరుగు ప్రయాణంలో ఉన్న భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు



# వంద రోజుల లక్ష్యాల్లో ప్రజలకు మేలు చేసే అంశాలను చేర్చండి

### ప్రభుత్వ పథకాలకు బ్యాంకుల ద్వారా రుణాల మంజూరుకు వీలుగా రుణ మేళా ఏర్పాటు చేయండి
### జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



కర్నూలు(విజయ సారథి):వంద రోజుల లక్ష్యాల్లో శాఖాపరమైన అంశాలనే కాకుండా వినూత్నంగా ఆలోచించి ప్రజలకు మేలు చేసే అంశాలను కూడా చేర్చాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మూడవ విడత వంద రోజుల లక్ష్యాల పురోగతిపై జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రెండు విడతల వంద రోజుల లక్ష్యాలను అన్ని శాఖలు పురోగతి సాధించాయని కలెక్టర్ అధికారులను అభినందించారు. అదే స్ఫూర్తితో మూడవ విడత 100 రోజుల లక్ష్యాలను కూడా సాధించాలని కలెక్టర్ సూచించారు..సమీక్షలో భాగంగా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ, మార్కెటింగ్, ఉద్యాన, ఏపీ ఎం ఐ పి శాఖల అధికారులు మార్కెటింగ్ సౌకర్యాల ఏర్పాటు, స్టోరేజ్ పాయింట్స్ , వ్యవసాయ ఉత్పత్తుల రవాణా సౌకర్యాలను పెంచేలా తగిన ప్రతిపాదనలను వారం లోపు అందచేయాలని కలెక్టర్ ఆదేశించారు.. ఇందు కోసం నాబార్డ్, ఇతర కేంద్ర ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలని సూచించారు.. ఐఐఐటిడిఎం సహకారంతో తక్కువ ఖర్చుతో రైతులకు పనిముట్లు ఇవ్వడం, తదితర అంశాలను పరిశీలించాలన్నారు.. రైతులతో ఈఖూ గ్రూపులను ఏర్పాటు చేయాలని, రూరల్ హాట్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని ఆదేశించారు.. వాటి ఏర్పాటుకు కావలసిన భూమి కేటాయింపు కు ఆర్డీఓలు, డిఆర్ఓ తో చర్చించాలని కలెక్టర్ ఆదేశించారు. మత్స్య శాఖకు సంబంధించి లబ్దిదారులకు 3 వీలర్స్, డొమెస్టిక్ మార్కెటింగ్ యూనిట్ల మంజూరు పై దృష్టి పెట్టాలని కలెక్టర్ జిల్లా మత్స్య శాఖ అధికారిని ఆదేశించారు. మార్కెటింగ్ శాఖకు సంబంధించి మార్కెట్ ఫీజు వసూళ్లు మాత్రమే వంద రోజుల లక్ష్యాల్లో ఉన్నాయని, వ్యవసాయ మార్కెట్లలో సౌకర్యాల ఏర్పాటును కూడా లక్ష్యాల్లో కి చేర్చాలని కలెక్టర్ మార్కెటింగ్ అధికారిని ఆదేశించారు. ఎమ్మిగనూరు లో రైతు బజార్ ఏర్పాటు లో జాప్యంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. భూ సమస్యలు ఉంటే సబ్ కలెక్టర్ తో చర్చించాలన్నారు వారంలోపు ఏంశాన్ని పరిష్కరించాలని కలెక్టర్ మార్కెటింగ్ ఎడిని ఆదేశించారు. టమోటా ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుపై కలెక్టర్ ఏపీఎంఐపి పీడీని ఆరా తీశారు..ఆమోదం కొరకు ఫైల్ సెక్రెటరీ దగ్గర ఉందని ఆమె తెలుపగా, ఫైల్ వివరాలను ఇవ్వాలని కలెక్టర్ పిడి ని ఆదేశించారు.. పశు సంవర్ధక శాఖకు సంబంధించి నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ పథకం కింద యూనిట్స్ మంజూరుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అశుసంవర్ధక శాఖ అధికారిని ఆదేశించారు. 13 వ తేదీన జరిగే బ్యాంకర్స్ మీటింగ్లో ఈ అంశాన్ని అజెండాగా చేర్చాలని కలెక్టర్ సూచించారు. అన్ని బ్యాంకులు, అన్ని శాఖల అధికారులతో స్కీమ్ ల వారీగా అక్కడికక్కడే రుణాలు మంజూరు చేసేలా పెద్ద్ ఎత్తున రుణ మేళా ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ లీడ్ బ్యాంక్ మేనేజర్ ను ఆదేశించారు. నిరుద్యోగ యువత, ఎంటర్ప్రెన్యూర్స్ కి ఉపయోగపడేలా అన్ని ప్రభుత్వ పథకాల వివరాలతో ఒక బుక్ లెట్ ను కూడా తయారు చేయించాలని కలెక్టర్ ఎల్డీఎంను ఆదేశించారు. నాబార్డ్ నిధులతో చెక్ డ్యాంల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్ మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ ని ఆదేశించారు.సామర్థ్యం ఉన్న స్వయం సహాయక సంఘ మహిళలకు ఎమ్మెస్ఎంఈలు ఏర్పాటు చేసేందుకు ముందుకు వస్తున్నారని, వారికి ఏపీఐఐసీ భూమిని కేటాయించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డిఆర్డిఏ ఏపీఐఐసి అధికారులను ఆదేశించారు..వందరోజుల లక్ష్యాల్లో భాగంగా పరిశ్రమల శాఖ, ఫ్యాక్టరీల ద్వారా ఉపాధి పొందిన వివరాల డేటాను తీసుకోవాలని కలెక్టర్ జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారిని ఆదేశించారు.. అలాగే కర్నూలు నగరంలో మార్టులు, షాపుల ద్వారా ఉపాధి పొందిన వారి డేటాను సేకరించాలని మున్సిపల్ కమిషనర్ కార్మిక శాఖ అధికారులను ఆదేశించారు.ఎం ఎస్ ఎం ఈ సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని, కర్నూలు రూరల్, అర్బన్ మండలాల్లో ఎక్కువగా పెండింగ్ ఉందని, వీటిని త్వరగా చేయించాలని కర్నూలు మున్సిపల్ కమిషనర్ను ఆదేశించారు. విద్యాశాఖకు సంబంధించి మూడు నెలల లోపు అన్ని స్కూళ్లను విజిట్ చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డీఈవో ను ఆదేశించారు.. 8,9, 10 తరగతులకు సంబంధించిన విద్యార్థులకు బెస్ట్ టీచర్స్ తో వివిధ బోధనా పద్ధతుల ద్వారా పాఠాలు చెప్పే వీడియో లను తయారు చేయించాలని కలెక్టర్ డీఈవో ను ఆదేశించారు.వీటిని యూట్యూబ్లో అప్లోడ్ చేసి విద్యార్థులకు చూపించాలని సూచించారు..వచ్చే హాలీడేస్ లో ఈ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు..సోషల్ వెల్ఫేర్ బిసి వెల్ఫేర్ హాస్టల్ లలో త్వరితగతిన మరమ్మతులను పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.. మంజూరు చేసిన నిధులను పూర్తిగా వినియోగించుకునేలా,మార్చి లోపు పనులు పూర్తి కావాలని ఇంజనీరింగ్ శాఖల అధికారులను ఆదేశించారు. పోషన్ ట్రాకర్ లో డేటాను తప్పనిసరిగా అప్లోడ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఐసిడిఎస్ పిడి ని ఆదేశించారు.. ఈ అంశంపై సిడిపిఓ లకు, సూపర్వైజర్లకు తగిన శిక్షణ ఇవ్వాలని కలెక్టర్ సూచించారు..నగరంలో గ్రీనరీ పెంచే విధంగా ప్లాంటేషన్ చేపట్టాలని , ఇందు కోసం అటవీశాఖ నుంచి మొక్కలు తీసుకోవాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ను ఆదేశించారు.శివారు ప్రాంతాల్లో కూడా ఇంటింటి చెత్త సేకరణ జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ను ఆదేశించారు.గూడూరు మున్సిపాలిటీలో పారిశుధ్యం అధ్వాన్నంగా ఉందని, చెత్తను తొలగించి క్లీన్ చేయించాలని గూడూరు మున్సిపల్ కమిషనర్ను ఆదేశించారు.. వచ్చే మూడు నెలల్లో పూర్తయిన అన్ని చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను ఫంక్షన్ లోకి వచ్చేటట్లు చూడాలని డిపిఓను ఆదేశించారు..టిడ్ కో ఇళ్లకు సంబంధించి ఏ ఏ మౌలిక సౌకర్యాలు ఏర్పాటు చేయాలి, ఎంత బడ్జెట్ అవసరం, లబ్ధిదారులకు ఇల్లను స్వాధీనం చేసే అంశాలపై పూర్తి నివేదికను తనకు అందజేయాలని కలెక్టర్ టిడ్ కో అధికారిని ఆదేశించారు..సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా.బి. నవ్య, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్వో వెంకట నారాయణమ్మ, సంబధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

PRINTED, EDITED, PUBLISHED AND OWNED BY P.VENKATESWARLU, PRINTED AT PRAVEEN OFFSET PRINTERS, OLD BUSTAND, KURNOOL-518001 AP, PUBLISHED FROM HO.NO.45/403- 10, BHAGATSING NAGAR, KURNOOL AP, Cell : 9700370499, Email : vijayasarathi2010@gmail.com